RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 349 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శుక్రవారం
12, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పోలీస్ పరీక్షల కీ విడుదల

- 14 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్,మే11(ప్రజా మంటలు) :** రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐ,ఏఎస్ఐ (ఫింగర్ ప్రింట్స్) మెయిన్స్ పరీక్షల ప్రిలిమినరీ కీని పోలీసు నియామక మండలి టీఎస్ఎల్పీఆర్బీ విడుదల చేసింది. ప్రాథమిక కీని టీఎస్ఎల్పీఆర్బీ అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. ఏవైనా అ భ్యంతరాలు ఉంటే ఈ నెల 14న సాయంత్రం 5 గంటల వరకు తెలపవచ్చని అధికారులు సూచించారు. అయితే సంబంధిత ఆధారాలను నిర్ణీత నమూనాలో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

# ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వానిదే అధికారం

లెఫ్టినెంట్ గవర్నర్ పాత్ర పరిమితమే
ప్రభుత్వ విధానాల మేరకు నడుచుకోవాల్సిందే
అన్ని రాష్ట్రాల్లో ఉన్న మాదిరిగానే అధికారాలు
కేజ్రీవాల్ సర్కార్‌కు సుప్రీంలో భారీ ఊరట
అధికారలపై సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు



**న్యూఢిల్లీ,మే11(ప్రజా మంటలు):** ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఇవాళ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎన్నికైన ప్రభుత్వానిదే అధికారమని విస్పష్ట తీర్పును ఇచ్చింది. దీంతో కేజ్రీవాల్ పెత్తనానికి కత్తెర వేస్తున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు చెక్ పడనుంది. చాన్నాళ్లుగా ఢిల్లీ సర్కార్, ఆ రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య జరుగుతున్న వివాదానికి సుప్రీం బ్రేక్ వేసింది. ఈ కేసులో 2019 నాటి సింగిల్ జడ్జీ తీర్పుతో ఏకీభవించడం లేదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న విషయాన్ని తాము అంగీకరించ బోమన్నది. ఢిల్లీ ప్రభుత్వం, ఎల్జీ మధ్య జరిగిన వివాదంపై జస్టిస్ అశోక్ భూషణ్ 2019లో తీర్పును వెలువరించారు. అయితే ఆ తీర్పును తాము అంగీకరించడం లేదని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. దీంతో సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ ప్రభుత్వానికి భారీ విజయం దక్కింది. అధికారులను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు సుప్రీం తెలిపింది. ఇక అన్ని రాష్ట్రాల తరహాలోనే ఢిల్లీలో పాలన ఉంటుందని సుప్రీం తెలిపింది. ల్యాండ్, పోలీస్, లాపై అధికారం కేంద్రానికి ఉంటుందని కోర్టు చెప్పింది. మిగిలి అన్ని అంశాలపై శాసనాధికారం ఢిల్లీ సర్కార్‌కు ఉంటుందని కోర్టు చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ తీర్పును చదివి వినిపించారు. అయిదు గురు సభ్యుల ధర్మాసనం గురువారం ఏకగ్రీవ తీర్పును వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవహారలను కేంద్ర సర్కార్ టేకోవర్ చేసుకోరాదని కూడా రాజ్యాంగ ధర్మాసనం తన

మిగతా... 2లో

# గవర్నర్, స్పీకర్‌లది... తప్పే...

శివసేన సంక్షోభంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం జోక్యం చేసుకోదు
- గవర్నర్,స్పీకర్‌ల నిర్ణయాన్ని తప్పుపట్టిన సుప్రీం
- తీర్పుతో షిండే సర్కార్‌కు ఊరట

**న్యూఢిల్లీ,మే11(ప్రజా మంటలు) :** మహారాష్ట్రలో శివసేన సంక్షోభంపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. చీఫ్ విప్ నియామకంపై అప్పటి మహారాష్ట్ర గవర్నర్, స్పీకర్‌ల నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. అయితే ఉద్ధవ్‌థాక్రే విశ్వాసపరీక్షను ఎదుర్కోలేదని, అందుకే ఆయన్ను తిరిగి సీఎంగా నియమించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో సీఎం షిండేకు ఊరట లభించింది. అంతే కాకుండా షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోలేదని, ఈవిషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. సుప్రీంకోర్టు తీర్పుతో మహారాష్ట్రలో షిండే సర్కార్‌కు ధోకా లేదని తేలింది. ఇది ఓ రకంగా ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి తీర్పు ఎదురుదెబ్బగానే భావించాలి. రాజకీయ సంక్షోభం సమయంలో స్పీకర్ ఎలాంటి పాత్రను నిర్వహించాలన్న విషయంపై



సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం నిర్ణయం తీసుకోబోతుంది. ఉద్ధవ్ ఠాక్రే రాజీనామా చేయకుంటే కోర్టు ఆయనకు ఉపశమనం కలిగించేదని సీజేఐ తీర్పులో వెల్లడించడం విశేషం. ప్రత్యేక కేసు మెరిట్‌పై నిర్ణయం తీసుకున్నామని సీజేఐ తెలిపారు. కార్యనిర్వాహక వర్గాన్ని జవాబుదారీగా చేయడం ప్రజలచే నేరుగా ఎన్నుకోబడిన శాసనసభ్యుల విధి అని సిజెఐ అన్నారు. ఆర్టికల్ 212 అంటే సభకు

మిగతా... 2లో

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్

- మే16 నుంచి జూన్ పదివరకు తొలిదశ రిజిస్ట్రేషన్
- అడ్మిషన్ల ప్రక్రియను ప్రకటించిన ఉన్నతవిద్యామండలి

**హైదరాబాద్,మే11(ప్రజా మంటలు):** డిగ్రీ కోర్సుల్లో ఆన్‌లైన్ ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మండలి గురువారం విడుదల చేసింది. ఉతన్న విద్యాశాఖ మండలి చైర్మన్ లింబాద్రి షెడ్యూల్‌ను విడుదల చేశారు. మూడు విడుతల్లో డిగ్రీ ప్రవేశాల దోస్త్ పక్రియ సాగుతుందన్నారు.



మాసబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలిలో డిగ్రీ దోస్త్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, కళాశాల విద్యాకమిషనర్ నవీన్ మిట్టల్ ప్రకటించారు. దోస్త్ నోటిఫికేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ,పాలమూరు, మహాత్మగాంధీ, శాతవాహన విశ్వవిద్యాలయాల పరిధిలోని 1060 కళాశాలల్లో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం వొకేషనల్, బీకాం హానర్స్, బీఎస్‌డబ్ల్యు,బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.. మూడు విడతల్లో డిగ్రీ అడ్మిషన్ల పక్రియ పూర్తి చేయనున్నారు. దోస్త్ వెబ్ సైట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోని సహాయ కేంద్రాలద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. అర్హత కలిగిన విద్యార్థులు ఫేజ్ 1లో మే 16 నుంచి జూన్ 10 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మే 20 నుంచి జూన్ 10వ తేదీ వరకు

మిగతా... 2లో

## వరుస పేలుళ్ల ఘటనలో కీలక మలుపు

- పేలుళ్లకు కారకులైన ఐదుగురి అరెస్ట్
- పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ వెల్లడి

**అమృత్‌సర్,మే11(ప్రజా మంటలు) :** అమృత్‌సర్ లోని గోల్డెన్ టెంపుల్ సమీపంలో గత ఐదురోజులుగా వరుస పేలుళ్లు సంభవిస్తున్నాయి. బుధవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన పేలుళ్లకు కారకులైన ఐదుగురు వ్యక్తులను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గురువారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో.. గోల్డెన్ టెంపుల్ సమీపంలో తక్కువ జనసాంద్రత కలిగిన హెరిటేజ్ వీధిలో పేలుడు సంభవించింది. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి పేలుడు కేసులను పరిష్కరించినట్లు గురువారం పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ చెప్పారు. మే 6వ తేదీ ఆదివారం స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించింది. మరలా ఆ తర్వాతి రోజు



సోమవారం మరో పేలుడు సంభవించింది. ఈ రెండు ఘటనల తర్వాత ఈరోజు హెరిటేజ్ వీధిలో మరో పేలుడు సంభవించింది. దీంతో ఐదురోజుల్లోనే మూడు పేలుళ్ల ఘటనలు చోటుచేసుకున్నాయి. గురువారం తెల్లవారుజామున జరిగిన పేలుడు ప్రదేశానికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ)

మిగతా... 2లో

## ప్రభుత్వాన్ని శాసించే చర్యలకు దిగొద్దు

- సమ్మె విరమించి విదుల్లో చేరితే మంచిది
- జెపిసిలకు మరోమారు మంత్రి ఎర్రబెల్లి హెచ్చరిక

**హైదరాబాద్,మే11(ప్రజా మంటలు) :** నిబంధ నలకు విరు ద్ధంగా చేస్తున్న సమ్మెను జూనియర్ పంచాయతీ



కార్యదర్శులు వెంటనే విరమించుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జేపీఎస్‌లను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని జరుగుతున్న ప్రచారం నిజం కాదని చెప్పారు. అలాంటి ప్రచారాన్ని నమ్మొద్దని తెలిపారు.

మిగతా... 2లో



## డబుల్ ఇళ్ల పేరుతో పేదలకు కుచ్చుటోపీ

ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్కలు చెప్పండి
బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్

**సంగారెడ్డి,మే11(ప్రజా మంటలు) :** డబుల్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్..ఎంతమందికి ఇల్లు ఇచ్చారో చెప్పాలని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. వారిని ఇంకెంతకాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. మరో ఐదునెలల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం నిలువనీడ లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. తెలంగాణలో ఇండ్ల కోసం ఎంతో మంది దరఖాస్తులు చేసుకున్నారని.. ఎంతమందికి కేటాయించారో చెప్పాలన్నారు. అన్ని లెక్కలను ప్రభుత్వం చెప్పడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తే రాష్ట్రం కేవలం ఏడు వేల మందికి కేటాయించి మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణానికి నిధులు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు బండి సంజయ్. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్ ప్రారంభమయ్యింది. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన బండి సంజయ్ ర్యాలీలో పాల్గొన్నారు. పోతరెడ్డిపల్లి చౌరస్తానుంచి కలెక్టరేట్ వరకు ఈ మార్చ్ సాగనుంది. కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ మాట్లాడారు. రాష్ట్రంలో పాలన పడకేసిందని.. కేసీఆర్ పక్కా రాజకీయాలకు పరిమితం అయ్యారని అన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పంచాయతీ కార్యదర్శులు ఆందోళన చేస్తున్నారన్నారు. వారిని అణిచి వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణ వచ్చేదా.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కూడా సీఎం అణిచివేస్తున్నారన్నారు. రైతు నష్టాలపై సమీక్ష చేసే సమయం కూడా ముఖ్యమంత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. ఇక్కడి రైతులను ఆదుకోని కేసీఆర్ అబ్ కీ బార్ కిసాన్ సర్కారు అంటూ దేశ రాజకీయాలకు వెళ్తా అంటున్నారని విమర్శించారు. నిరుద్యోగు లకు భరోసా ఇచ్చేందుకు అన్ని జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉగ్రవాద కార్యకలాపాలను

మిగతా... 2లో

## బెదిరింపులు ఆపి.. చర్చించండి

- జెపిసిలకు మద్దతు తెలిపిన కోదండరామ్

**సూర్యాపేట,మే11(ప్రజా మంటలు) :** బెదిరింపులు ఆపి చర్చలు జరిపి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని టీజేఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఓపిఎస్ల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తీసేయడం అంటే నైజాం పాలనలో ఉన్నామా రాచరిక పాలనలో ఉన్నామా అర్థం కావడం లేదని అన్నారు. బెదిరింపులు ఆపి చర్చలు జరిపి ప్రభుత్వం సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం



పంచాయతీ కార్యదర్శులకు హామీ ఇచ్చి మాట తప్పడం శోచనీయం కాదన్నారు. పంచాయతీ కార్యదర్శుల పై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకుని గ్రామస్థాయి నుంచి ఉద్యమం చేస్తామన్నారు.

మిగతా... 2లో

## ఓట్లు కావాలి కానీ... బాధలు పట్టవా?




- సిఎం కెసిఆర్‌పై షర్మిల మండిపాటు

**హైదరాబాద్,మే11(ప్రజా మంటలు) :**బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ రైతుల బాధలు మాత్రం పట్టడం లేదని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ పై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల ట్విట్టర్లో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వడ్లు మొలకెత్తి గుండె భారమై ఓ కౌలు రైతన్న ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోతానని రైతు ముందే చెప్పినా.. ఆదుకోని అసమర్థ ప్రభుత్వమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ది కండ్లు ఉన్నా చూడలేని సర్కారని... చెవులు ఉన్నా వినలేని ప్రభుత్వమని మండిపడ్డారు. కేసీఆర్ దొరకు..రైతుల ఓట్లు కావాలి

మిగతా... 2లో

## ప్రజానాడి



# ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వానిదే అధికారం

**మొదటిపేజీ తరువాయి..**
తీర్పులో వెల్లడించింది. ధర్మాసనంలో సీజేఐతో పాటు జస్టిస్ ఎంఆర్ షా, కృష్ణమురారీ, హిమా కోహ్లీ, పీఎస్ నర్సింహాలు ఉన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వమే అధికారులపై నియంత్రణ కలిగి ఉండాలని, ఒకవేళ అలా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి ఆఫీసర్లపై నియంత్రణ లేకుంటే, అప్పుడు ఆ సర్కార్ బాధ్యత సన్నగిల్లుతుందని కోర్టు చెప్పింది. ప్రభుత్వానికి ఆఫీసర్లు స్పందించకుంటే, అప్పుడు సమిష్ఠ బాధ్యత నీరుగారే అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది.
ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ – రాష్ట్ర ప్రభుత్వ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఢిల్లీపై పూర్తి అధికారం ప్రజా ప్రభుత్వానిదేనని సుప్రీం తేల్చి చెప్పింది. ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వం చేతుల్లోనే అధికారం ఉండాలని.. ఎల్జీ చేతుల్లో కాదని సుప్రీం స్పష్టం చేసింది. ప్రభుత్వాధికారులపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉండాలని.. లేదంటే తమను ఎవరూ తాకలేరన్న భావన అధికారుల్లో పెరుగు తుందని పేర్కొంది. తద్వారా జవాబుదారీతనం లేకుండా పోతుందని అభిప్రాయపడింది. నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ – ఢిల్లీ (ఢిల్లీ ప్రభుత్వం) మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వం మాదిరిగానే భావించాలని సుప్రీం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ అధికారాలను విస్తరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీర్పులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. మొత్తానికి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కి ఈ తీర్పుతో ఊరట లభించింది.

### అమెరికా చట్టసభల

# ముందుకు కొత్త బిల్లు..

**అమల్లోకి వస్తే భారతీయులకు పండగే..**

న్యూయార్క్,మే11(ప్రజా మంటలు) : అమెరికాలో అధికార డెమోక్రటిక్ పార్టీ బుధవారం ఓ కొత్త పౌరసత్వ బిల్లును ప్రవేశపెట్టింది. అమెరికాను




ఆశ్రయించిన విదేశీయు లకు సత్వర పౌరసత్వం ఇచ్చేందుకు ఉద్దేశించిన ఈ బిల్లులో భారతీయులకు మేలు చేకూర్చేలా గ్రీన్ కార్డు, హెచ్–1బీ వీసా విధానాల్లో పలు కీలక మార్పులు సూచించారు. గ్రీన్ కార్డులపై దేశాల వారీగా ఉన్న కోటాను తొలగించాలని ప్రతిపాదించారు. యూఎస్ సిటిజన్ షిప్‌యాక్ట్– 2023 పేరిట అమెరికా చట్టసభల సభ్యురాలు లిండా సాంఛేజ్ ఈ బిల్లును ప్రవేపెట్టారు. అమెరికాకు ప్రభుత్వ పరిశీలనలో ప్రమాదరహితులుగా తేలిన విదేశీయులు పన్ను చెల్లిస్తే ఐదేళ్ల లోపు పౌరసత్వం కల్పించేలా ప్రతిపాదించారు. అమెరికా యూనివర్సిటీల్లో ఉన్నతచదువులు చదువు కున్న విదేశీయులకు అమెరికాలో నివాసం మరింత సులభతరం చేయాలని ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. గ్రీన్ కార్డులు త్వరగా జారీ అయ్యేందుకు కొన్ని సూచనలు పొందుపరిచారు. హెచ్–1బీ వీసాదారులపై ఆధారపడ్డ కుటుంబసభ్యులకు పని చేసుకునే వీలు కల్పించాలని కూడా పేర్కొన్నారు. హెచ్–1బీ వీసాదారుల పిల్లలు వయసు మీరి దేశాన్ని వీడాల్సిన దుస్థితిని తప్పించేందుకూ కొన్ని ప్రతిపాదనలు చేశారు. మెక్సికో నుంచి వచ్చిన వలసదారుల కుమార్తెగా ఈ బిల్లు ప్రవేశపెట్టడం నాకెంతో గర్వకారణం. విఫలమవు తున్న వలస విధానంలో లోపాలను సరిదిద్దేందుకు ఈ బిల్లులో కొన్ని కీలక ప్రతిపాదనలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# తెలంగాణలో పడకేసిన పాలన

**రాజకీయాలకే పరిమితమైన కెసిఆర్**
**రైతులను, జెపిసిలను పట్టించుకోని సిఎం**
**ప్రభుత్వంపై మండిపడ్డ బిజెపి లక్ష్మణ్**

హైదరాబాద్,మే11(ప్రజా మంటలు) : రాష్ట్రంలో పాలన పడకేసిందని.. కేసీఆర్ ఫక్తు రాజకీయాలకు పరిమితం అయ్యారని బీజేపీ రాజ్యసభ సభ్యులు సమయం కూడా ముఖ్యమంత్రి లేకపోవడం దురదృష్ట కరమన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. అమ్మకు అన్నం పెట్టేవాడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నట్టు కేసీఆర్ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇక్కడి రైతులను ఆదుకోని కేసీఆర్ అబ్కీబార్ కిసాన్ సర్కారు అంటూ దేశ రాజకీయాలకు వెళ్తా




లక్ష్మణ్ అన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నా.. పంచాయతీ కార్యదర్శులు ఆందోళన చేస్తున్నా పట్టింపు లేకుండా పోయిందన్నారు. వారిని అణిచి వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ...గత ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణ వచ్చేదా.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కూడా సీఎం అణిచివేస్తున్నారన్నారు. రైతు నష్టాలపై సమీక్ష చేసే అంటున్నారని విమర్శిం చారు. నిరుద్యోగులకు భరోసా ఇచ్చేందుకు అన్ని జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఉగ్రవాద కార్యకలాపాలను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని... కేసీఆర్ ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ కంటే పీపుల్స్ పల్స్ నమ్ముతామని.. కర్నాటకలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందనే నమ్మకం ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# ఇమ్రాన్‌ను వెంటనే విడుదల చేయండి

**కోర్టుకు వస్తే అరెస్ట్ చేస్తారా**
**ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది**
**ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాక్ సుప్రీం**

ఇస్లామాబాద్,మే11(ప్రజా మంటలు) : అరెస్ట్ చేసిన మాజీ ప్రధాన మంత్రిని వెంటనే రిలీజ్ చేయండి అంటూ పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఒంటెద్దు పోకడలతో అదుపులోకి తీసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. పాక్ సుప్రీంకోర్టులో సుదీర్ఘమైన వాదనలు నడిచాయి.. పాక్ రేంజర్లు కోర్టు లోపలికి వచ్చి.. బలవంతంగా ఎత్తుకెళ్లటంపై మండిపడింది కోర్టు. ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ తర్వాత పాక్ దేశ వ్యాప్తంగా అల్లర్లు చెలరేగాయి. శాంతి భద్రతలు అదుపు తప్పాయి. ఈ క్రమంలోనే అత్యున్నత న్యాయ స్థానం జోక్యం చేసుకుని.. అత్యవసరంగా విచారణ చేపట్టింది. పాకిస్తాన్ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఉమర్ అక్త్ ఈ వ్యాఖ్యలు చేశారు. అల్ ఖదీర్ ట్రస్టుకు అక్రమంగా భూములను కేటాయించి.. 5 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారనే అభియోగాలపై అవినీతి నిరోధక కోర్టుకు వచ్చారు ఇమ్రాన్ ఖాన్.. ఈ సమయంలోనే.. పాక్ రేంజర్లు కోర్టు లోపలికి వచ్చి



అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఇది ముమ్మాటికీ కోర్టు ధిక్కరణెళి అని.. గంటలోగా సుప్రీంకోర్టుకు తీసుకురావాలంటూ జడ్జీలు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాక్ ప్రభుత్వం.. ఇమ్రాన్ ఖాన్ ను కోర్టుకు తీసుకొచ్చింది. విచారణ తర్వాత వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### వరుస పేలుళ్ల ఘటనలో

# కీలక మలుపు

**మొదటిపేజీ తరువాయి..**
అధికారులతోపాటు, పంజాబ్ పోలీసులు చేరుకుని ఫోరెన్సిక్ నమూనాలను సేకరించి.. ఘటనపై విచారణ జరుపుతున్నారు. పేలుళ్లకి పాల్పడిన వ్యక్తులు తుపాకీ వంటి వాటిని ఉపయోగించలేదని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని పోలీసు అధికారులు తెలిపారు. ఇక హెరిటేజ్ వీధిలో పేలుళ్లకు ఉపయోగించిన పేలుడు పదార్థాలు రెండు హెల్త్ డ్రింక్ క్యాన్‌లతో నిండి ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. ఇక ఈ వరుస పేలుళ్లలో సోమవారం జరిగిన ఘటనలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో పేలుడు పదార్థాలు కంటైనర్‌లో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ పేలుళ్లలో ఉపయోగించిన పేలుడు పదార్థాలు చాలా అనాగరికంగా ఉన్నాయని, వీటిని అధునాతనంగా ఉపయోగించలేదని పోలీసులు తెలిపారు. ఇక మే 6వ తేదీన జరిగిన పేలుడులో ఒక వ్యక్తి గాయపడ్డారు. అలాగే కొన్ని భవనాల అద్దాలు దెబ్బతిన్నాయి.

### బెదిరింపులు ఆపి..

# చర్చించండి

**మొదటిపేజీ తరువాయి..**
ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తీసేస్తామని బెదిరించడం ప్రజాస్వామ్య పద్ధతిలో మంచిది కాదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. ఆత్మగౌరవ పోరాటాన్ని గౌరవించి పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. పది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. మే9న సాయంత్రం 5 గంటలలోగా విధుల్లో చేరాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. 9న ఉద్యోగులు విధుల్లో చేరకుంటే విధుల్లో చేరని వారిని తొలగిస్తామని స్పష్టం చేశారు.

### ఓట్లు కావాలి కానీ...

# బాధలు పట్టవా?

**మొదటిపేజీ తరువాయి..**
కానీ రైతుల బాధలు మాత్రం వద్దని విమర్శించారు. కేసీఆర్‌కు ఓట్ల కోసం రైతు నినాదం కావాలి కానీ ఆదుకునే విధానం వదని ఎద్దేవా చేశారు షర్మిల. కేసీఆర్ సిగ్గుపడాలని తొమ్మిదేళ్లలో 9 వేల మంది రైతులను బలి తీసుకున్న కేసీఆర్.. మరో రైతు ప్రాణం తీసుకోక ముందే ఇచ్చిన మాట ప్రకారం ఆఖరి గింజ వరకూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ సెంటర్లు అన్ని తెరవాలని.. క్వింటాలుకు 12 కిలోల తరుగు దోపిడీ ఆపాలన్నారు. తడిసిన వడ్లు సైతం కొనాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కనీసం రూ.10 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. ఇప్పటికే 2023లో దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినా పంట బీమా కూడా లేని దిక్కుమాలిన పాలన కేసీఆర్ దని ధ్వజమెత్తారు షర్మిల.?

### డబుల్ ఇళ్ల పేరుతో

# పేదలకు కుచ్చుటోపీ

**మొదటిపేజీ తరువాయి..**
రాజకీయాలకు అతీతంగా ఖండించాలని... కేసీఆర్ ఎందుకు ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అన్నారు.

## తమిళనాడు కోస్తా తీరంపై ద్రోణి

చెన్నై,మే11(ప్రజా మంటలు) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పాటు ఉత్తర తమిళనాడు కోస్తా తీరంపై ఆవహించి వున్న ఉపరితల ఆవర్తనం కారణంగా అల్పపీడనం ఏర్పడివుంది. ఇది మరింతగా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో నాగపట్టణం, తూత్తుక్కుడి, పాంబన్ ÷ార్బర్లలో ఒకటో నెంబరు తుఫాను హెచ్చరికను జారీ చేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా డెల్టా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అదేవిధంగా అధికారుల హెచ్చరిక నేపథ్యంలో నాగపట్టణం జిల్లాకు చెందిన దాదాపు 20 వేల మంది జాలర్లు సముద్రం లోకి వెళ్ళలేదు. అలాగే, 27 జాలర్ల గ్రామాల్లో జాలర్లకు చెందిన ఆరు వేల్గ ÷బైర్ బోట్లు చేపల వేటకు దూరంగా ఉన్నారు.

## విపక్షాల ఐక్యతకు నితీశ్ కృషి

**మహారాష్ట్ర నేతలతో చర్చ**

ముంబై,మే11(ప్రజా మంటలు) : వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల నాటికి విపక్షాలు ఏకం చేయడానికి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2024లో మరోసారి



కేంద్రంలో బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఆయన బీజేపీయేతర పార్టీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇటీవలే ఒడిషా సిఎం పట్నాయక్, జార్ఖండ్ సిఎం సోరేన్‌లను కలసిని నితీశ్ కుమార్ తాజాగా గురువారం ముంబైలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో సమావేశం అయ్యారు. బీహార్ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌తో కలిసి గురువారం మధ్యాహ్నం ముంబైకి చేరుకున్నారు నితీశ్ కుమార్. మొదట ఉద్ధవ్ ఠాక్రేతో భేటీ అయ్యారు. సాయంత్రం శరద్ పవార్‌ను కలుస్తారని జేడీయూ ఎమ్మెల్సీ కపిల్ పాటిల్ చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై చర్చించనున్నారని తెలిపారు. నితీశ్, తేజస్వీ గత నెల 24న పశ్చిమబెంగల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో భేటీ అయిన విషయం తెలిసిందే. అంతకుముందు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ ముఖ్యనేత సోనియాగాంధీతో భేటీ అయ్యారు.

# గవర్నర్, స్పీకర్‌లది...తప్పే...

**మొదటిపేజీ తరువాయి..**
సంబంధించిన అన్ని విధానపరమైన లోపాలు న్యాయ సమీక్ష పరిధికి మించినవి అని అర్థం కాదని అపిఎ అన్నారు. అసలు విప్‌ను స్పీకర్ పరిశీలించలేదని కోర్టు పేర్కొంది. గోగావాలేను విప్‌గా చేయాలనే నిర్ణయం సరికాదని సీజేఐ అన్నారు. షిండే వర్గానికి చెందిన నేతను స్పీకర్ చీఫ్ విప్‌గా చేయలేమని సీజేఐ తెలిపారు. గవర్నర్ నిర్ణయం రాజ్యాంగం ప్రకారం లేదని కోర్టు పేర్కొంది. ఉద్ధవ్ ఠాక్రే బలపరీక్షను ఎదుర్కోలేదని ఆయన అన్నారు. అందువల్ల వారికి ఎలాంటి ఉపశమనం లభించదు. దీని కారణంగా ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడి సంకీర్ణ ప్రభుత్వం పడిపోయింది. ఈ సందర్భంలో, ఉద్ధవ్ ఠాక్రే వర్గం నాయకుడు సంజయ్ రౌత్ మాట్లాడుతూ, సిఎం షిండేతో సహా 16 మంది ఎమ్మెల్యేలను ఈ రోజు అనర్హులుగా ప్రకటిస్తే, ఈ ద్రోహుల గుంపు అంతం అవుతుంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో ప్రచురించిన కారణాల జాబితా ప్రకారం, జస్టిస్ చంద్రచూడ్ ఈ విషయంలో తీర్పును ప్రకటిస్తారు. ÷ాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ ఎం.ఆర్. షా, జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ పి.ఎస్. నరసింహులు కూడా ఉన్నారు. సంబంధిత పిటిషన్లపై విచారణను పూర్తి చేసిన తర్వాత రాజ్యాంగ ధర్మాసనం తన నిర్ణయాన్ని మార్చి 16, 2023న రిజర్వ్ చేసింది. ఈ కేసులో తుది విచారణ ఫిబ్రవరి 21న ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్‌లో ఉంచారు. మొత్తంగా సుప్రీంకోర్టులో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి ఊరట లభించింది. ఏక్ నాథ్ షిండే చీఫ్ విఫ్ నియామకం చెల్లదని, అది చట్ట వ్యతిరేకమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్టీలో విభేదాలను పార్టీలోనే పరిష్కరించు కోవాలి తప్ప గవర్నర్ జోక్యం తగదని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. పార్టీ విభేదాలను ప్రభుత్వంపై రుద్దకూడదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. అనర్హత నోటీసులను సవాల్ చేస్తూ తొలుత ఏక్‌నాథ్ షిండే సుప్రీంను ఆశ్రయించారు. షిండేతో ప్రమాణ స్వీకారం, బల నిరూపణకు ఆదేశిస్తూ గవర్నర్ చేపట్టిన చర్యను సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సైతం సుప్రీంను ఆశ్రయించారు. 2022 ఆగస్టులో రాజ్యాంగ ధర్మాసనానికి నాటి సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం కేసును బదిలీ చేసింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పొందుపర్చిన అనర్హత అంశాలతో పాటు ఆర్టికల్ 226, ఆర్టికల్ 32 సహా అనేక రాజ్యాంగపరమైన అంశాలపై సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్‌ను తొలగించాలంటూ ఒక పిటిషన్ పెండింగులో ఉండగా, ఆ స్పీకర్ అనర్హత అంశాలపై నిర్ణయం తీసుకోవడం కుదరదని షిండే వర్గం వాదించింది. సుప్రీంకోర్టులో కేసుపై విచారణ కొనసాగుతుండగానే ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన అంటూ కేంద్ర ఎన్నికల సంఘం తేల్చింది. ఉద్ధవ్ ఠాక్రే తరఫున ప్రముఖ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ, దేవదత్ కామత్ వాదనలు వినిపించారు. షిండే వర్గం తరఫున సీనియర్ న్యాయవాదులు నీరజ్ కిషన్ కౌల్, హరీశ్ సాల్వే, మహేశ్ జెఠ్మలానీ, మనీందర్ సింగ్ వాదనలు వినిపించారు. మహారాష్ట్ర గవర్నర్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు వాదనలు వినిపించారు.

### ప్రభుత్వాన్ని శాసించే

# చర్యలకు దిగొద్దు

**మొదటిపేజీ తరువాయి..**
ప్రభుత్వం తరపున తానుగానీ, మరెవరూ గానీ వారిని చర్చలకు పిలువలేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విరమించి విధుల్లో చేరితే బాగుంటుందన్నారు. వారిపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచిఅభిప్రాయం ఉందని, దానిని చెడగొట్టు కోవద్దని సూచించారు. ప్రభుత్వాన్ని శాసించాలని సాహసించడం, నియంత్రించాలని అనుకోవడం తప్పని వెల్లడించారు. వారు సమ్మె చేయడం చట్టవిరుద్ధమని చెప్పారు. సంఘాలు కట్ట బోమని, యూనియన్లలో చెరబోమని, సమ్మెలు చేసేది లేదని, ఎలాంటి డిమాండ్లకు దిగమని ప్రభుత్వానికి బాండ్ రాసిచ్చారని, ఇప్పుడు ఆ ఒప్పందాలను ఉల్లం ఘిస్తున్న తీరు బాగాలేదన్నారు. పైగా సోషల్ మీడియాలో జరుగుతున్న వెంటనే ప్రచారాన్ని నిలిపి వేయాలి సూచించారు. ఇప్పటికైనా మించిపోయిం దేమీ లేదని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

# డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్

**మొదటిపేజీ తరువాయి..**
వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. జూన్ 16న ఫేజ్ -1 సీట్ల కేటాయింపు ఉంటుంది. ఫేజ్ 2కి సంబంధించి జూన్ 16 నుంచి జూన్ 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొనేం దుకు అవకాశం కల్పించారు. ఫేజ్ 2 విద్యార్థులకు జూన్ 27 వరకు వెబ్ ఆప్షన్స్ సెలక్ట్ చేసుకొనే అవకాశం ఉంది. జూన్ 30న ఫేజ్–2 సీట్లను కేటాయిస్తారు. ఫేజ్ 3లో జూలై 1 నుంచి జూలై 5 వరకు రిజిస్ట్రేషన్,జులై 6న వెబ్ ఆప్షన్.. జులై 10న సీట్లను కేటాయిస్తారు. జూలై 17 నుంచి డిగ్రీ తరగ తులు ప్రారంభం కానున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి ప్రకటించారు. జూలై 10న మూడో విడత సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు. మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, రెండు, మూడో విడుతలో రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 17 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి వెల్లడించారు.

# యాదవులను అవమానించిన రేవంత్

**తక్షణం క్షమాపణలు చెప్పాలన్న గోసుల**

హైదరాబాద్,మే11(ప్రజా మంటలు) : యాదవ కులాన్ని కించపర్చిన రేవంత్‌రెడ్డి 24 గంటల్లోగా యాదవులకు క్షమాపణలు చెప్పాలని గొల్లకురుమల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. యాదవులను, వృత్తిని అవ మానించారని, రేవంత్ రెడ్డికి రాజనీతి శాస్త్రం తెలియని ఒక రౌడీ రాజకీయ నాయకుడని, ఒక ప్రధాన రాజకీయ పార్టీకి అధ్యక్షుడు స్థాయిలో ఉన్న ఆయన.. ఈ రాష్ట్రంలో ఓ యాదవ మంత్రిని ఆర్థిక,కుల అహం కారంతో దూషించడంపై ఆయన మండిపడ్డారు. యాదవులు శ్రీకృష్ణుని వారసులు, పశుపాలకులు, పరి పాలకులు కూడా అని అన్నారు. తాము ప్రపంచానికి అన్నం పెట్టే యాదవులమని, పాలు,పెరుగు, వెన్న, నెయ్యి, మాంసం ఉత్పత్తి చేసే వృత్తి అని, ఈ సమా జానికి పౌష్టిక ఆహారాన్ని అందించే ఉత్పత్తిదారుల మన్నారు. ÷ాజకీయ చరిత్ర తెలియని రేవంత్ రెడ్డి ఆర్థిక, కుల అహంకారంతో ఒక యాదవ్ మంత్రిని నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి యాదవ సమాజాన్ని అవమానించారని ఆయన విమర్శించారు. యాదవ వృత్తిని అవమానిస్తే ఊరు కునేది లేదన్నారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి బేషరతుగా యాదవలకు క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో గొల్లకురుమ(యాదవ)హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. దున్నపోతులతో గొర్రె పొట్టేళ్లతో గాంధీభవన్ ముట్టడిస్తామన్నారు. మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవా లని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పెరిగిన గిరిక తాటిచెట్లు

**స్వయంగా చెట్టు ఎక్కి కల్లుతీసిన మంత్రి**
**తాగి వావ్ అంటూ కితాబునిచ్చిన ఎర్రబెల్లి**

జనగామ,మే11(ప్రజా మంటలు) : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తాటి చెట్టు ఎక్కి స్వయంగా కల్లు తీశారు. తాను తీసిన కల్లును తాగి..వావ్ సూపర్ అంటూ కితాబిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి



మండలం మల్లంపల్లిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. గ్రామంలో గిరక తాటి చెట్టు నుంచి కల్లు వస్తుండటం గమనించారు. ఇంకేముంది కల్లు తీయాలన్న మంత్రి మంత్రి ఎర్రబెల్లిలో పుట్టింది. అనుకున్నదే తడువుగా నిచ్చెనతో గిరక తాటి చెట్టు ఎక్కారు. కల్లుకు కట్టిన లొట్టిని కిందకు దించారు. ఆ తర్వాత గ్లాసులో పోసుకుని లొట్టలేసుకుంటూ కల్లు తాగారు. పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో మూడేళ్ల క్రితం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గిరక తాటి మొక్కలను పంపిణీ చేశారు. అయితే మంత్రి ఎర్రబెల్లి పంపిణీ చేసిన గిరక తాటి మొక్కలు ఇప్పుడు పెరిగి పెద్దయి..కల్లు అందిస్తోంది. దీన్ని గమనించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తాను పంపిణీ చేసిన గిరక తాటి చెట్టు ఎక్కి కల్లు తీసి.., ఆ కల్లును త్రాగారు. తాటి చెట్ల కంటే గిరక తాటి చెట్లు చిన్నవిగా ఉంటాయి. వంద అడుగుల తాటి చెట్లు ఎక్కడం కంటే 10 నుంచి 20 అడుగుల ఎత్తున్న గిరక తాటి చెట్లు



ఎక్కడం ఈజీ అందుకే తెలంగాణ ప్రభుత్వం గతంలో గౌడసోదరులకు గిరకతాటి చెట్లను పంపిణీ చేసింది. సాధారణ తాటి చెట్టు సుమారు 100 అడుగుల ఎత్తులో ఉండి పంట పెట్టిన 14 సంవత్సరాలకు గాని గీతకు రాదు. కానీ బీహార్ రాష్ట్రానికి చెందిన గిరక తాటి చెట్లు 20 అడుగుల ఎత్తులో ఉండి కేవలం ఐదేళ్లకే గీతకు వస్తాయి. అలాగే 100 తాటికాయలు వరకు దిగుబడినిస్తాయి. సీజన్ లో అయితే రోజుకు 3 నుంచి 10 లీటర్ల కల్లును అందిస్తోంది.

## సికింద్రాబాద్‌లో మే 13న "కుందేటి కొమ్ము" ఉచిత నాటక ప్రదర్శన

**సికింద్రాబాద్ మే 11 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ లోని అవర్ సాక్రెడ్ స్పేస్ లోని చౌర ఆడిటోరియంలో ఈనెల 13 శనివారం సాయంత్రం 7 గంటలకు అవార్డ్ విన్నింగ్ కుందేటి కొమ్ము నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు భూమిక థియేటర్




నిర్వాహకులు తెలిపారు. గరికపాటి ఉదయభాను దర్శకత్వం, ఎం. దివాకర బాబు రచించిన కుందేటి కొమ్ము నాటకంలో నేటి యువతకు మంచి సందేశం ఉంటుందని, ప్రదర్శన పూర్తిగా ఉచితమని, ఎలాంటి ఎంట్రీ ఫీ లేదని వివరించారు.



పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో అత్యధిక రిజల్ట్ 10 జిపిలు సాధించిన జనగామ ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఇందిరా ఉపేందర్ రెడ్డిని తల్లిదండ్రుల పక్షాన సన్మానించిన పేరెంట్స్ కమిటీ భూక్య వాసు నాయక్, కాసుల శ్రీనివాస్.

## మెరిసిన జనగామ సెయింట్ మేరిస్

**జనగామ మే 11 (ప్రజామంటలు):** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జనగామ జిల్లా కేంద్రంలోని సెయింట్ మెరిస్ పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. విద్యార్థులు బి. దివ్యశ్రీ, కె. నగేష్ నాయక్, యల్. మౌర్య, వై వరుణ్ తేజ 10/10



జిపిఎ సాధించారు. 100 కు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైమోన్ థామస్ విద్యార్థులను అభినందించారు.

## బిజెపి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలి

**మెట్ పల్లి మే 11 (ప్రజామంటలు):** మెట్ పల్లి పూర్వ నియోజకవర్గ ఎమ్మెల్యే, మహారాష్ట్ర మాజీ గవర్నర్, సిహెచ్ విద్యాసాగర్ రావు మెట్ పల్లి పర్యటనలో



భాగంగా మెట్ పల్లి పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఘన స్వాగతం పలికారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... మన కోరుట్ల నియోజకవర్గానికి బిజెపి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి నియోజకవర్గాన్ని బిజెపి కైవసం చేసుకోవాలని అందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, సాంబారి ప్రభాకర్, కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాగేష్ తదితర బిజెపి సీనియర్ నాయకులు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

- **వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలు**
- **3 నెలల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష**

**మల్యాల మే 11 (ప్రజామంటలు):** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మల్యాల తహసీల్దార్ సుజాత అన్నారు. గురువారం మల్యాల తహసీల్దార్ చాంబర్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ద్విమాస పత్రికలను తహసీల్దార్ సుజాత ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సిటిజన్స్ ప్రతినిధులు కలిసి తహసీల్దార్ కు పుష్పగుచ్చాలు అందించి పట్టు శాలువాలతో సన్మానించి అంద జేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ పిలుపు ప్రత్యేక ద్విమాస పత్రికలు వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహనకు దర్శిణులుగా ఉన్నాయన్నారు. సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు సీనియర్ సిటిజన్స్ కు చేస్తున్న సేవలను అభినందించారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల మాజీ అధ్యక్షుడుగా హరి అశోక్ కుమార్ తాను అహర్నిశలు ఉద్యోగుల, పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నారని, వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న ఆదర్శనీయుడని అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులైన వృద్ధులను నిరాదరిస్తే ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో వారికి 3 నెలల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే వీలు వయో వృద్ధుల సంరక్షణ చట్టంలో ఉందన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలు



సీనియర్ సిటిజన్స్ కు భరోసా నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సీనియర్లు సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు ఎం.డి.యాకుబ్, కోశాధికారి వెలముల ప్రకాష్, మల్యాల నాయబ్ తహశీల్దార్ అరుణ్ కుమార్,గిర్దావర్ రాజేందర్ రావు జిల్లా, డివిజన్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో మే 15 న సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభ

- **జయప్రదం చేయాలని చాడ వెంకటరెడ్డి ఇంటింటా ప్రచారం.**

**హుస్నాబాద్ 11 మే (ప్రజామంటలు):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజలంతా ముక్తాకంఠంతో ఎండగట్టాలని చాడ వెంకటరెడ్డి అన్నారు గురువారం నాడు హుస్నాబాద్ మండలం పొట్లపల్లి, పందిల్ల గ్రామాల్లో సిపిఐ నాయకులు, కార్యకర్తలతో కలిసి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఇంటింటికి తిరిగి ఈనెల 15న హుస్నాబాద్ లో జరిగే సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని చాడ వెంకటరెడ్డి కోరారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని జిఎస్టి పెంచి పేద మధ్య తరగతి ప్రజలపై పెనుబారం మోపుతుందని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మత ఘర్షణలు, కులాల మధ్య కొట్లాటలు రేపి ప్రజలను విభజించి పాలిస్తుందని కాషాయీకరణ కోసం వెంపర్లాడుతూ ప్రజలను మానసికంగా దెబ్బతీస్తుందని ప్రజాధనం కోట్లాది రూపాయలు విజయ్ మాల్యా, ఆధాని, అంబానీ లకు తొత్తుగా మారి కోట్లాది రూపాయలు పన్నుల రూపేనా కట్టకుండా ఎగవేయిస్తూ పేదవాళ్ల మీద పెత్తనం చేస్తు పేదల బ్యాంకు రుణాలను కట్టకపోతే అక్రమ కేసులు పెడుతున్నా బిజెపి ప్రభుత్వం విజయ్ మాల్యా లాంటి వాళ్లను వెనుకేసుకొస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టేందుకు కుట్రలు సాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు



పథకం అందరికీ రేషన్ కార్డులు అందించేంతవరకు సిపిఐ పోరాటం సాగిస్తుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఐలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజకుమార్, సిపిఐ పొట్లపల్లి, పందిల్ల గ్రామ శాఖ కార్యదర్శి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టాటా స్త్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ - ప్రతిమ ఫౌండేషన్ అమ్మక్కపేట వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్సవము

- **మాజీ మహారాష్ట్ర గవర్నర్, సి.హెచ్. విద్యాసాగర్ రావు**

**మెట్ పల్లి మే 11 (ప్రజామంటలు):** మాజీ హెూం శాఖ మాత్యులు హాజరై శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినటువంటి మనదేశంలో వారికి కావలసినటువంటి ఉపాధి, అవకాశాల, ప్రయోజనాల రూపకల్పనలో దీర్ఘ దర్శి, రాజకీయ దురంధరుడు సి. హెచ్. విద్యాసాగర్ రావు వారి మనః పలకం నుండి ఉద్భవించినదే యువత నైపుణ్యత సెంటర్లు అమ్మక పేట, ఎంతో మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాల యొక్క నైపుణ్యత శిక్షణ ఇప్పివ్వ డమే కాకుండా వారికి ఉన్నతమైనటువంటి హెూదాలో హైదరాబాద్, ముంబై లాంటి పెద్ద పెద్ద నగరాల్లో ఉద్యోగాల ను ఇప్పిస్తూ ఎన్నో కుటుంబాల ఎదుగుదలకు కారణం అవుతున్నాయి. ఇలాంటి ఈ తరుణంలో మన ప్రాంతంలో గల ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడపబడుతున్నటువంటి స్కిల్ సెంటర్ నుండి శిక్షణ పొంది ఉత్తీర్ణులై ఉద్యోగంలో స్థిరమైనటువంటి వారితో ఇంట్రాక్షన్ షేసన్, ఈ సెంటర్ ద్వారా నడపబడినటువంటి కార్యక్రమాల వీడియో ని ప్రదర్శన చేసి మరియు శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... టాటా స్త్రైవ్ అమ్మక్కపేట్ సెంటర్ ద్వార ఇప్పటి వరకు 972 మందికీ ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించమని తెలియచేశారు. తన చేతుల మీద సర్టిఫికెట్ ఇవ్వటం సంతోషకరమని పదో తరగతి 12వ తరగతి పూర్తి చేసుకున్న వారు ప్రతి ఒక్కరు ఒత్తిడి లేకుండా ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందాలని ఉంది వారు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉంటాయని దానిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్టుగా సబ్కా వికాస్ విశ్వాస్ అలాగే సబ్కా ప్రాయాస్ భాగంగా స్కిన్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని దీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పెద్ద బోయ పోచయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, కౌన్సిలర్ చర్లపల్లి మీనా, సాంబార్ ప్రభాకర్, సురభి భూమ్ రావు, సుఖేందర్ గౌడ్, సునీత వెంకట్, సురభి నవీన్ రావు, మేనేజర్ హరికృష్ణ ఇన్స్టిట్యూట్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు తధితరులు పాల్గొన్నారు.

## లారీ నుండి పడిన వడ్ల సంచులు

- **వాటిని లారీ లో లోడ్ చేస్తున్న లారీ డ్రైవర్, క్లీనర్**
- **వేగంగా వచ్చిన మోటార్ సైకిల్ ఢీ కొని క్లీనర్ ఎండి గౌసుద్దీన్ మృతి**

**మెట్ పల్లి మే 11 (ప్రజామంటలు):** మే 10 రాత్రి 9:30 సమయంలో హుస్సేన్ నగర్ గ్రామం దాటిన తర్వాత హుస్సేన్ నగర్ ముత్యంపేట మెయిన్ రోడ్డు వద్ద ఓబులాపూర్ నుండి వడ్ల లోడుతో వెళ్తున్న లారీ లోని వడ్ల సంచులు చెట్టుకు తట్టుకుని వడ్ల సంచులు రోడ్డుపైన పడిపోవడం వలన వాటి సంచులను లారీ డ్రైవర్ మరియు క్లీనర్, ఇంకొంతమంది చుట్టుపక్కల గ్రామస్తులు కలిసి అట్టి సంచులను రోడ్డు నుండి క్లియర్ చేస్తున్న సమయంలో హుస్సేన్ నగర్ కు చెందిన షేక్ షరీఫ్ 19 వయసు అను వ్యక్తి బజాజ్ డిస్కవరీ మోటార్ సైకిల్ పై అతివేగంగా వచ్చి మోటార్ సైకిల్ ను వడ్ల సంచుల మీదుగా తీసుకెళ్లి లారీ డ్రైవర్ కు మరియు క్లీనర్ కు టక్కరి అయి లారీ క్లీనర్ ఎండి గౌసుద్దీన్ కరీంనగర్ అక్కడికక్కడే చనిపోగా లారీ డ్రైవర్ లేకథ్ అలి కి



స్వల్ప గాయాలు అయినాయి. మృతుడి కొడుకు షేక్ అమన్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## కొల్లూరు రేవతి పెళ్లికి పుస్తే మట్టెలు సమర్పణ

**జనగామ మే 12 (ప్రజామంటలు):** జనగామ పట్టణం సంజయ్ నగర్ లో ఉంటున్న నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన (కీర్తిశేషులు: కొల్లూరు విజయ, రాములు) కుమార్తె కొల్లూరు రేవతి పెళ్లి



సందర్భంగా మానవతా దృక్పథంతో గట్టు సిద్ధులు గట్టు కృష్ణ (సిద్ధార్థ టెక్స్ టైల్స్) అమ్మాయికి పుస్తే మట్టెలు సమర్పించారు. అమ్మాయికి ఎవరు లేని కారణం అక్కలదేవి రజనీ, ఓంకార్ దంపతులు కన్యాదానం చేస్తున్నారు. అబ్బాయికి పెళ్లి బట్టలను అక్కలదేవి సింహాద్రి అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, మంచికట్ల రాజేష్, అక్కలదేవి ఓంకార్ రజినీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలం

**జనగామ మే 11 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం విఫలమైందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. గురువారం రోజున సిపిఎం





పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ కార్యదర్శుల రాజకీయ శిక్షణ తరగతులకు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనక రెడ్డి పాల్గొని మాట్లాడారు. రెండవ పూట క్లాసులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై క్లాస్ బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, మారేడు వినోద్, దామెర అబ్రహం లింకన్, కొమ్మగాని రాజు, వల్లబోస్ కళ్యాణ్, కంట్రీస్ మల్లేష్, ఎండి గౌసియా, కొన్ని శాంత, ఎర్ర రజిత, మునిపట్ల జయ, గుండు శశిరేఖ, భవాని కర్ణ ఉప్పల సంతోషిని, కస్తూరి పొన్నాల ఉమ, టాక్ ఆనంద్ కౌర్, భాగ్యలక్ష్మి, నాజియా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎం.సి.హెచ్. హాస్పిటల్ తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ మే 11 (ప్రజామంటలు):** ఎం.సి.హెచ్. హాస్పిటల్ ను జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో నార్మల్ డెలివరీ ఇస్ ను ప్రోత్సహించాలని ఆసుపత్రి కి వచ్చిన ప్రతి గర్భిణీ స్త్రీలకు ఏలాంటి



ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఓపి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి పరీక్షలు హాస్పటల్లోనే జరగాలని, స్కానింగ్ లు కూడా హాస్పిటల్లోనే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చిన డిఎంహెచ్వో డాక్టర్ ప్రశాంత్, డా సుగుణాకర్ రాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సి.హెచ్. రవీందర్, డాక్టర్ ఎం.సి.హెచ్. డాక్టర్లు, సిస్టర్లు గైనకాలజిస్ట్ పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని పని తీరును ఇంజనీర్లతో కలిసి సమీక్షించినారు.



**ఎడ్యుకేషన్ ఎంకరేజ్మెంట్ వ్యవస్థాపకులు కొండబోయిన రాజు యాదవ్ ప్రోత్సాహంతో ఎస్ఎస్సి లో జిపిఎ 10/10 సాధించిన 'దేవరబోయిన సుశాంత్' కు పై చదువుల కోసం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేత. పాల్గొన్న వార్డ్ మెంబర్ ఇబ్రహీం, ఆకుల శ్రవణ్, దేవర బోయిన కుమార్ యాదవ్, పల్లె సంపత్ యాదవ్.**

# కన్నడ కలల సౌధం ఎవరిదో..!

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. ఈలోగా ఎన్నికలు ముగిసిన వెంటనే సంస్థలు తమ ఎగ్జిట్‌పోల్ ఫలితాలను ప్రకటించాయి. చాలావరకు ఎగ్జిట్‌పోల్స్ అన్నీ కాంగ్రెస్‌కు మెజార్టీ దక్కుతుందని తేల్చాయి. బిజెపి అధికారంలోకి రావడం కష్టమేనని కూడా తెలిపాయి. ఇప్పటికే అధికారంలో ఉన్న బిజెపి కన్నా కాంగ్రెస్ ముందంజలో ఉంది. ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకటనతో కాంగ్రెస్ శిబిరంలో సమజంగానే ఉత్సాహం నెలకొంది. ఎవరికి వారు తామే ముఖ్యమంత్రి కాబోతున్నట్లుగా ప్రకటించుకుం టున్నారు. మొత్తంగా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వ పతనం ఖాయమని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. ఇదిలావుంటే ఓటర్లలో ఇంకా చైతన్యం రావడం లేదు. ముఖ్యంగా ఉద్యోగులు ఇళ్లు వీడడం లేదు. సెలవు ఇచ్చినా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఓటు అన్నది ప్రభుత్వాల ఏర్పాటులో కీలకం అన్నది గుర్తించడం లేదు. ఎవరికి వారు తమకెందుకులే అన్న చందంగా ఉండడంతో ఓటింగ్ శాతం తగ్గిపోతోంది. కర్నాటకలో దాదాపు 66 శాతం మాత్రమే ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. నిజానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ పరిస్థితి మారడం లేదు. ఓటు వేయకుంటే సంక్షేమ, అభివృద్ధి పథకాలను కట్ చేయాలి. అలాగే ప్రభుత్వ సేవలు అందకుండా చేయాలి. అప్పుడే ప్రజలు ఓటు కోసం వస్తారు. ఇకపోతే ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకారం కాంగ్రెస్ పుంజుకోవడం ఖాయమని తేలింది. బజరంగ్‌దళ్ నిషేధం, ముస్లింలకు పదిశాతం రిజర్వేషన్లు ఇక్కడ బాగా కా పుట్టించాయి. ఇవి ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది కూడా ముఖ్యం. 224 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న కర్ణాటకలో పూర్తి మెజారిటీకి 113 సీట్లు కావాలి. కాంగ్రెస్‌కు 120కు పైగా స్థానాలు వస్తాయని, బిజెపికి ఈసారి వంద కూడా రావని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడిస్తున్నాయి. జెడి(ఎస్)కు 20 స్థానాలు వరకూ వస్తాయని ఫలితాలు చెబుతున్నాయి. ఈ సర్వే ఓ రకంగా బిజెపికి వ్యతిరేకంగా ప్రజల మూడ్‌ను తెలియచేస్తోంది. కర్నాటకలో బిజెపి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోంది. అక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్నా ప్రజలకు ఒరిగింది శూన్యం. ఈ క్రమంలో అక్కడ బిజెపి ఓడితే గుణపాఠం నేర్చుకోవాలి. లేదా సర్వేలను కాలరాస్తూ గెలిస్తే మంచి పాలనకు శ్రీకారం చుట్టాలి. అయితే కర్ణాటకలో బిజెపి ప్రభుత్వ పతనం ఖాయమని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకారం కాంగ్రెస్ పుంజుకోవడం ఖాయమని తేలింది. 224 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న కర్ణాటకలో పూర్తి మెజారిటీకి 113 సీట్లు కావాలి. కాంగ్రెస్‌కు 120కు పైగా స్థానాలు వస్తాయని, బిజెపికి ఈసారి వంద కూడా రావని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడిస్తున్నాయి. జెడి(ఎస్)కు 20 స్థానాలు




వరకూ వస్తాయని ఫలితాలు చెబుతున్నాయి.సిఎంగా మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అని 42 శాతం మంది, ప్రస్తుత ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై అని 24 శాతం, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి అని 17 శాతం, మాజీ సీఎం బి.యడియూరప్ప అని 14 శాతం మంది, డి.కె.శివకుమార్ అని 3 శాతం మంది కోరుకుంటున్నారని ఈ సర్వే తెలిపింది. కర్ణాటకలోని మొత్తం ఆరు రీజియన్లలో ఐదింటిలో కాంగ్రెస్ ముందంజలో ఉండగా కోస్తా కర్ణాటకలో మాత్రం బిజెపి ముందంజలో ఉంది. ముంబయి కర్ణాటకలో కాంగ్రెస్ బిజెపిపై స్వల్ప ఆధిక్యత కనబరుస్తోంది. ఓల్డ్ మైసూర్‌లో కాంగ్రెస్ జెడి(ఎస్) పై స్వల్ప ఆధిక్యత కనబరుస్తోంది. బిజెపికి మరొకసారి అవకాశం ఇస్తారా అని అడగ్గా 53 శాతం ఇచ్చేది లేదని, 41 శాతం ఇస్తామని, 6 శాతం ఏమీ చెప్పలేమని సమాధానం ఇచ్చారు.కాంగ్రెస్ మేనిఫెస్టో, రాహుల్ జోడోయాత్ర కొంతవరకు ప్రభావం చూపాయి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి, పట్టణ ప్రాంతాలలో మంచినీటి సమస్య తదితర అంశాలపై అధికార బిజెపి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రధానంగా గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. పాత పెన్షన్ పథకం అమలు చేయకపోవడం తో బిజెపిపై ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వంలోని అవినీతిని ఎండగడుతూ చేసిన '40శాతం కమిషన్ సర్కారు' నినాదం ప్రజల్లోకి బాగా వెళ్లింది. బిజెపి లేవనెత్తిన జై బజరంగ్‌బలి, టిప్పు సుల్తాన్, ఈద్గా మైదాన్ వంటి వివాదాస్పద అంశాలు ప్రజలపై ప్రభావం చూపలేక పోయాయి ముస్లిం రిజర్వేషన్ల ఎత్తివేత వల్ల ముస్లింలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారని కూడా భావిస్తున్నారు. రాష్ట్రంలోని 56 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేపట్టినట్లు పీపుల్స్ సర్వే పేర్కొంది. కొన్ని ఎ గ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కు మెజారిటీ స్థానాలు వస్తాయని, జెడిఎస్ కింగ్ మేకర్‌గా ఉంటుందని పేర్కొన్నాయి. బిజెపి పూర్తి మెజారిటీ వచ్చే అవకాశముందని సువర్ణ జంకీబాత్, న్యూస్ నేషన్ సిజిసి సర్వే మాత్రమే పేర్కొన్నాయి.

అయితే సర్వేలు ఒక్కోసారి నిజం అవుతున్నాయి. ఒక్కోసారి విఫలం అవుతున్నాయి. నిజానికి బిజెపి పాలన దేశంలో ఏమంత గొప్పగా లేదు. కర్నాటకలోనూ పెద్దగా గొప్పగా లేదు. అక్కడ కమిషన్ల ప్రభుత్వంగా పేరుగడించింది. ఈ క్రమంలో బిజెపికి ఓటేయాల్సిన అవసరం లేదని ప్రజలు గుర్తించారా అన్నది చూడాలి. అయితే చాలా సంస్థల అంచనాలను పరిశీలిస్తే హంగ్ సభ ఏర్పడే అవకాశాలను కొట్టివేయలేమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక వేళ హంగ్ ఏర్పడితే ప్రాంతీయ పార్టీగా ఉన్న జేడీఎస్ మరోమారు కింగ్ మేకర్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే ఆ పరిస్థితి రాదని.. సొంతంగానే తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రకటించారు. సీఎం బసవరాజ్ బొమ్మై మాత్రం ఈ సర్వేలను తోసిపుచ్చారు. తమకు క్షేత్ర స్థాయి నుంచి అందిన సమాచారం ప్రకారం.. సంపూర్ణ మెజారిటీతో గెలుస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 113 సీట్లు అవసరం కాగా.. ప్రధాన సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్‌కు 106కుపైగా ఖాయమని స్పష్టమవుతోంది.

**నోట్: సాంకేతిక కారణాల వల్ల ఈ రోజు నేటి కథ ప్రచురించడం లేదు...**

## ఆయల్‌పామ్‌కు అనుకూలంగా నేలలు

రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాకుచెందిన మంత్రి వేముల ప్రశాంత రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిలు రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద



ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. వాతారణంతో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా జిల్లా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. నిజామబాద్ లాంటి జిల్లా ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

## పంటనష్టపరిహారంలో నిబంధనలపై రైతుల ఆందోళన

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక నిబంధనలతో కొర్రీ పెడుతోంది. కేవలం కొందరికే పరిహారం అందేలా నిబంధనలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. వర్షాలకు వరి పంట కోయకుండా ఉండి నీటిలో తడిచి పాడైపోయిన, మొలకెత్తిన వరి పంటకే పరిహారం వర్తించేలా నిబంధనలు విధించింది.



అది కూడా ఎకరాకు రూ.ఆరువేలు మాత్రమే పరిహారం అందించనున్నారు. పనలపై దెబ్బతిన్న పంటలకు, కళ్లాల్లో ఉంచిన ధాన్యం రాశులకు నష్టం వాటిల్లినా వాటిని పరిగణలోకి తీసుకోకపోవడంతో రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు ఎన్యూమరేషన్ పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామ స్థాయిలో విఆర్ఒ, సర్పంచ్, వ్యవసాయ సహాయకుడు, ఒక రైతు, మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారి, తహశీల్దార్, ఎంపిడిఒలతో కమిటీలుగా ఏర్పడి పంట నష్టాలను అంచనా వేస్తున్నారు.పంట నష్ట పరిహారం కోసం ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టింది. ఎకరాకు రూ.35 నుంచి రూ.40 వేలు పెట్టుబడి ఖర్చులు అవుతుంటే ఎకరాకు రూ.ఆరు వేలు మాత్రమే పరిహారం ఇవ్వనున్నారు. వర్షాలకు వరి పంట కోయకుండా ఉండి నీటిలో తడిచి పాడైపోయిన, మొలకెత్తిన వరి పంటలకే పరిహారం వర్తించేలా నిబంధన పెట్టారు. 33 శాతంపైన పంట నష్టం జరిగితేనే పరిహారం ఇవ్వనున్నారు. పనలపై పాడైన పంటకు, కళ్లాల్లో

ఉంచిన ధాన్యం రాశులకు నష్టం వాటిల్లినా వాటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. అనేకమంది రైతులు వర్షాల వలన నష్టపోయి తక్కువ ధరకు బయట మార్కెట్‌లో ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. 75 కిలోల బస్తాపై రూ.200 నుంచి రూ.300 వరకూ కోల్పోయారు. ఎకరాకు 50 బస్తాలు దిగుబడి వస్తే రూ.10 వేలు నుంచి రూ.15 వేలు వరకూ రైతులు నష్టపోయారు.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని 10 రోజులు ఆరబెట్టినా బస్తాకు ఎనిమిది కేజీల చొప్పున తరుగు తీసుకున్నారని ఆందోళన చెందుతున్నారు. తేమ, నూక శాతం పేరుతో ఒక్కో బస్తాకు రూ.170 కోల్పోయారు. నష్టపోయిన వారందరికీ నిబంధనలు సడలించి పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

## చేనేతకు చేయూత అవసరం

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృ తిక కళలలో ముఖ్యమైనదై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే కళ దేశానికి గర్వకారణం.

స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సము పార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నం పై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.

### భారత స్వాతంత్ర్య ఉద్యమం

జరుగుతున్న రోజులలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో, స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటి సారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్ హాల్లో సభ్యులంతా కలిసి ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడం తో పాటు దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపు నిచ్చారు.

భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ప్రపంచంలో



అతి కొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచ మంతా ఎగుమతులు చేయబడేవి. భారత దేశంలో అతి భారత ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, పోషించి, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో

ఇక్కడి వస్త్రాలు యూరప్ కు ఎగుమతి అయిన ఆధారాలు ఉన్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస డిజైన్ లో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టులో కైరో నగరంలో లభ్యమయాయి. కాలక్రమేణ బ్రిటిష్ పాలనలో, తర్వాత పారిశ్రామీకరణలో భాగంగా ఈ రంగం బాగా

దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తర తరాలుగా చేనేత కుటుంబాల లో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్రముఖ చేనేత్త కేంద్రాలలోని గ్రామాలలో, ఉపాధి విషయంలో వ్యవ సాయం తరువాత చేనేతది రెండవ స్థానం. కుటీర పరిశ్రమ కింద కోట్లాది మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది.

వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20%కు పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలతో 90% పైగా భారత దేశంలో నేయ బడతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు.

2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నది. 2008, ఆగస్టు 7న హైదరా బాదు లోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ, స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖమంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రకటించారు.

చేనేత పరిశ్రమ నేడు కుంటు పడింది. అనేక లోటుపాట్ల కారణంగా గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్ల పూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సి రావడం ముడి సరుకు ధరలు పెరుగుదల- కాటన్ /నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం, ఎరువులు, పురుగు మందులు, రసాయ నాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడం, ఎన్నో ప్రాంతాలలో పరిశ్రమ కనీస అవసరాలైన నీరు, స్థలం, విద్యుత్తు కూడా అందు బాటులో లేని స్థితి. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుం టాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు రిస్క్ లేకుండా వ్యాపారం చేయాలను కోవడం కారణం. మార్కెట్ల సదుపాయాలు లేకపోవడం వల్ల చేనేత పరిశ్రమకు పేటెంట్ హక్కులు లేకపోవడం వల్ల రక్షణ లేదు. అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. చేనేత సహకార

సంస్థలు రాజకీయ జోక్యం వల్ల అవినీతి వల్ల నష్టాల పాలు అయినాయి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అవుతున్నాయి.

లాక్ డౌన్ మరింత ప్రమాదం లోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. లాక్ డౌన్ వల్ల బట్టల వ్యాపారంపై పూర్తి ప్రభావం పడింది. దీని ఫలితం నేత కార్మికులను రోడ్డున పడేసిన పరిస్థితి. ప్రస్తుతం నేత కార్మికులుగా... ఒకరు చేతితో మగ్గంపై నేతనేసే వారు, చేనేత కార్మికులు. రెండోవారు, కరెంటు మెషీన్ల మీద నేత నేసేవారు మర కార్మికులు. లాక్ డౌన్ అందరినీ ఇబ్బందులకు గురి చేసింది. చేనేత రంగ పరిస్థితిని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం ద్వారా... తెలంగాణలో చేనేతలో 40 వేల కుటుం బాలకు సంక్షేమ కార్యక్రమాలు అమల వుతున్నాయి. పోచం పల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలాపూర్, ఆర్మూర్, వెల్టూర్, వేముల వాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు అయ్యాయి. బతుకమ్మ కోసం మహిళలకు ప్రభుత్వం చీరెలు అందించే పని కి సిరిసిల్ల నేత కార్మికులకు బాధ్యత అప్పగించి ప్రోత్సహిస్తున్నది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు.

ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడం తో పాటు, ప్రతీ భారతీయుడు తాను కొనే దుస్తుల్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15-20% చేనేత తయారీలు చేనేత వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగుతుంది.

చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించ గలుగుతాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ప్రజారోగ్యంలో వీర వనితలు

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం నర్సులు సేవలు. ఆస్పత్రిలో రోగి కోలుకోవాలంటే వైద్యులు చేసే ప్రయత్నంతో పాటు వారి పాత్ర కూడా కీలకంగా ఉంటుంది. వీరు క్షేత్ర స్థాయిలో ఉన్న రోగులకు, వైద్యులకు మధ్య సంధాన కర్తగా పని చేస్తారు. అనారోగ్యంతో ఆసుపత్రి గడప తొక్కిన రోగికి వైద్య సేవలు అందించే నర్సులు చూపించే ప్రేమ, ఆప్యాయత రోగిని సాంత్వన కలిగిస్తాయి. ఏ భేదం లేకుండా ప్రేమించే గుణం ఈ భూమిపై తల్లికి మాత్రమే ఉంటుందని అటు తర్వాత వైద్య వృత్తిలో నర్సులకు మాత్రమే సాధ్యం. కావున వైద్య రంగంలో నర్సులు సమాంతర వైద్యులుగా పేర్కొనడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా సాధారణంగా మహిళలే నర్సులుగా పని చేయడం జరుగుతుంది. వారు సహనం, ఓర్పుతో వ్యవహరిస్తూ రోగుల పట్ల సానుభూతి చూపిస్తారు. మొట్టమొదట 1974వ సంవత్సరం నుండి ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు నాంది పలికిన మహిళ 'ఫ్లోరెన్స్ నైటింగేల్' ఆమె స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా నర్సింగ్ వ్యవస్థ కొనసాగు తున్నది.

ఆమె పుట్టిన రోజైన మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రతి ఏట నిర్వహిస్తారు. వైద్య రంగంలో కీలకమైన నర్సుల వృత్తి గౌరవాన్ని, హుందాతనాన్ని తెలియజేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ రోజున గుర్తు చేసుకుంటారు. భారత దేశంలో మొట్టమొదటి సారిగా పోర్చుగీసువారు నర్సుల వ్యవస్థకు నాంది పలికారు. ప్రపంచ మహిళా ఉద్యోగినులలో 41 శాతం నర్సింగ్ రంగంలోనే ఉన్నారు. మన దేశంలో నర్సులు సంఖ్యలో కేరళ, మేఘాలయ ప్రథమ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కేరళ యువతుల్లో అత్యధికంగా నర్సు వృత్తిలోకి ప్రవేశించి విదేశాల్లో పని చేస్తున్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం మన దేశంలో మంత్రసానుల వ్యవస్థ ప్రాచుర్యంలో ఉండేది. ఆరోగ్య సదుపాయాలు లేని ఆ రోజుల్లో తల్లీబిడ్డల యోగక్షేమాలు మంత్రసానులు చూసేవారు. నేటికీ అక్కడక్కడ మారుమూల ఆదివాసీ, గ్రామీణ సమూహాలలో పురుడు పోయడం, బాలింతల ఆరోగ్య సంరక్షణలో మంత్రసానుల పాత్ర ఉన్నది. వారే ఎఎన్ఎం (Auxiliary nurse mid wifery) లేదా ఆరోగ్య కార్యకర్తగా పిలవబడుతూ గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవల సహాయకురాలిగా పని చేయడం జరుగుతుంది. క్షేత్ర స్థాయిలో తలి, బిడ్డ ఆరోగ్యంలో పురోగతి సాధించడానికి ఆమె కీలక పాత్ర పోషిస్తుంది. గర్భిణీలు, బాలింతలు నవజాత శిశువు సంరక్షణ లాంటి ప్రజారోగ్య సంబంధిత అంశాలలో వారి సేవలు వెలకట్టలేనివి.

మిడ్ వైఫరీ సేవలపై ప్రముఖ మెడికల్ జర్నల్ 'లాన్సెట్' పత్రిక గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం సమర్థవంతమైన మిడ్ వైఫరీ సేవల ద్వారా దేశంలో 83% మాత, నవజాత శిశు మరణాలను నివారించవచ్చని, 24% ముందస్తు జనాలను తగ్గించామని పేర్కొన్నది. అనగా మాతా శిశు సంరక్షణలో వారి సేవలు అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉన్నవని చెప్పవచ్చు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యకర్త సేవలు కీలకమైనవి. గ్రామాల్లోని మాతాశిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాల




అమలు, కాలానుగుణ అంటువ్యాధులపై అవగాహన, మందుల పంపిణీ, పారిశుద్ధ్యంపై అవగాహన, కుటుంబ నియంత్రణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో పాటు ఇతర ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుంది. అదే విధంగా గ్రామాల్లోని ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు తదితర అనేక విభాగాల సమన్వయంతో గ్రామ ఆరోగ్యాభివృద్ధికి తన వంతు పాత్ర పోషించడం జరుగుతోంది.

అందరికీ ఆరోగ్యం అనే ప్రభుత్వ లక్ష్య సాధనలో నర్సులు కీలక భూమిక పోషించడం జరుగుతోంది. పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారింది. అందువల్ల అనేక మంది మధ్య తరగతి కుటుంబాలు నర్సింగ్ వృత్తిని ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో బడుగు వర్గాల ఉపాధి మార్గంగా ఈ వృత్తిపై ముద్ర వేయడం బాధాకరం. ప్రస్తుతం నర్సింగ్ వృత్తిలో ఉన్న వాళ్లకు పని ప్రదేశాల్లో వేధింపులు, అరకొర వేతనాలు, జీతాల చెల్లింపులో జాప్యం, ఎక్కువ పని గంటలు వృత్తిపరమైన ఎదుగుదల లేకపోవడం, రాత్రి వేళ ల్లో విధులు నిర్వహించడం లాంటి సమస్యలు నర్సుల సేవలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రస్తుతం భారత్‌లో నర్సులకు ఉపాధి అవకాశాలు తక్కువ ఉండటం, తగిన ప్రోత్సాహం కొరవడడం వలన మెరుగైన జీతభత్యాలు కొరకు విదేశాలకు వెళ్తున్నారు. అదే విధంగా క్షేత్ర పర్యటనలో దాడులు, అదనపు బాధ్యతలు, ఆరోగ్య సేవలందిస్తున్నపుడు కనీస వైద్య పరికరాలు కొరత, ఉద్యోగ అభద్రత వంటివి వీరి పని నాణ్యతపై ప్రభావం చూపుతున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే నర్సింగ్ వృత్తిని చేపట్టే వారు భవిష్యత్తులో క్రమేణా తగ్గుముఖం పడతారనేది వాస్తవం. ఈ పరిస్థితి ప్రాథమిక ప్రజారోగ్య రంగం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం ప్రభుత్వం వైద్య రంగంలో నర్సులను, గ్రామ స్థాయి లో ఆరోగ్యం కార్యకర్తల నియామకం చేపట్టాలి.

అప్పుడే ప్రజారోగ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంది. వారి రక్షణ చర్యలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నర్సు, ఆరోగ్య కార్యకర్తల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ నవతరం ఈ వృత్తిని ఎంచుకొనే విధంగా ప్రోత్సహించాలి.

నర్సులకు సరైన శిక్షణ, గౌరవం, హోదా, వేతనాలు అందజేయాలి. ప్రభుత్వ జాతీయ ఆరోగ్య విధాన రూపకల్పనలో వారి సేవలను పరిగణనలోకి తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది. నేడు కరోనా నేపథ్యంలోనైనా ప్రభుత్వాలు వైద్యరంగానికి మూలస్తంభాలుగా పని చేసిన వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది కంటికి రెప్పలా కాపాడుకోవాలి. ప్రాథమిక ప్రజారోగ్య జగత్తులోని వీర వనితలుగా పని చేస్తున్న వీరికి ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ నైతిక మద్దతునిచ్చి గౌరవించాలి.

## సెట్విన్ ఆధ్వర్యంలో దశలవారీగా

# ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడతాం....

**- మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్..**

హైదరాబాద్ (నమస్తే కూకట్‌పల్లి): సెట్విన్ ఆధ్వర్యంలో జంట నగరాలలో నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో నడుపుతున్న మినీ








బస్సులలో 15 సంవత్సరాలు పూర్తయిన బస్సులను దశలవారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా పర్యాటక సాంస్కృతిక పురావస్తు యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్. వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ గోల్కొండ నుండి చార్మినార్ రూట్లలో ఒక బస్సు, సికింద్రాబాద్ మెహిదీపట్నం రూట్లలో మరో బస్సును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సెట్విన్ ఆధ్వర్యంలో జంట నగరాల లలో 100 మినీ బస్సులను నడుపుతున్నామని, వాటిని దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చడం జరుగుతుందన్నారు. అలాగే, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సెట్విన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సెట్విన్ బస్సు ఆపరేటర్లు ప్రయాణికులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని, ముందుకు సాగాలని, అలాగే బస్సులను పరిశుభ్రంగా ఉంచుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కే. వేణుగోపాలరావు, మేనేజర్ ఎంఏ మోయిజ్, సెట్విన్ మినీ బస్సు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్ రెడ్డి, అలీ షేర్ ఖాన్, డి సుదర్శన్ రెడ్డి, హసన్ అలీ, అబ్దుల్లా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి ఎన్జీటీ భారీ జరిమానా

**సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతిపై ఆగ్రహం**

చెన్నై,మే11(నమస్తే కూకట్‌పల్లి): ఏపీ ప్రభుత్వానికి ఎన్జీటీ భారీ జరిమానా విధించింది. చిత్తూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలపై సీరియస్ అయిన ఎన్జీటీ ఏపీ ప్రభుత్వానికి రూ.100 కోట్ల జరిమానా విధించింది.




గుత్తా గుణశేఖర్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ పుష్ప సత్యనారాయణ, నిపుణుడు డాక్టర్ కె. సత్యగోపాల్‌లతో కూడిన ఎన్జీటి చెన్నై బెంచ్ తీర్పును వెలువరించింది. ఆవులపల్లి , ముదివీడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ అనుమతులను సైతం ఎన్జీటీ రద్దు చేసింది. మూడు రిజర్వాయర్లను ఒకే జీవో కింద చేపట్టి తాగునీటి కోసమని ఏపీ ప్రభుత్వం మొదట వాదించింది. పర్యావరణ అనుమతులు తీసుకున్న తరువాతే ఎన్జీటి ఆదేశించిన తరువాత మూడు ప్రాజెక్టులను విడగొట్టి ఆవులపల్లి రిజర్వాయర్‌కి మాత్రమే ఏపీ ప్రభుత్వం పర్యావరణ అనుమతి తీసుకుంది. పర్యావరణ అనుమతుల దస్త్రాలలోనూ ఫ్యాబ్రికేట్ చేశారని ఎన్జీటి పేర్కొంది.కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీటి కమిటీ ఏర్పాటు చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర స్థాయి పర్యావరణ మదింపు సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే అంశాన్ని పరిశీలించాలని ఎన్జీటి ఆదేశించింది. పిటిషనర్ గుత్తా గుణశేఖర్ తరపున ఎన్జీటిలో లాయర్ కె. శ్రవణ్ కుమార్ వాదించారు.

పర్యావరణ అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న దరఖాస్తుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన కంపెనీ ఫీజు చెల్లించింది. మూడు ప్రాజెక్టులకు కలిపి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులను తీసుకోకుండా మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఉన్న శాఖ అనుమతులు మాత్రమే ఏపీ ప్రభుత్వం తీసుకుంది. దీనిపై ఎన్జీటీ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది.

# హైదరాబాద్ చేరుకున్న ఐశ్వర్య భౌతిక కాయం

**కన్నీరుమున్నీరయిన తల్లిదండ్రులు**

హైదరాబాద్,మే11(నమస్తే కూకట్‌పల్లి): గత శనివారం అమెరికాలో జరిగిన దుండగుడి కాల్పుల్లో మృతి చెందిన తాటికొండ ఐశ్వర్య మృతి పార్థివదేహం గురువారం ఉదయం హైదరాబాద్ కు చేరుకుంది. మృతదేహాన్ని రాత్రి తొమ్మిది గంటల వరకు సరూర్‌నగర్ లోని జడ్జీ నివాసం వద్ద ఉంచుతారు. అనంతరం అంత్యక్రియలు చేయనున్నారు. అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని ఒక మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో 9 మంది మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన తాటికొండ ఐశ్వర్య (27) ఉన్నట్లు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ జిల్లా జడ్జిగా పని చేస్తున్న తాటికొండ నర్సిరెడ్డి కుమార్తె ఐశ్వర్య.. కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే ఉన్నత విద్యను



అభ్యసించింది. చదువు పూర్తి చేసిన ఆమె ఉద్యోగం రావడంతో అక్కడే ఉంటోంది. శనివారం మధ్యాహ్నం 3.30 గంటల (అమెరికా కాలమానం) సమయంలో డాలస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియర్ మాల్‌లో షాపింగ్‌కు వెళ్లింది. ఆ సమయంలో నల్లరంగు కారులో వచ్చిన దుండగుడు.. బయటి నుంచే కాల్పులు జరిపాడు. విషయం తెలుసుకొని అక్కడకు చేరుకున్న పోలీసులు దుండగుడిని కాల్చి చంపారు. ఈ కాల్పుల్లో ఐశ్వర్య సహా 8 మంది మృతి చెందారు.

ఐశ్వర్య దగ్గర నుంచి ఐడీ కార్డు సాయంతో ఆమెను గుర్తించి.. హైదరాబాద్‌లోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఐశ్వర్య మృతితో కొత్తపేటలోని ఆమె ఇంటి వద్ద విషాద చాయలు అలుముకున్నాయి. జిల్లా కోర్టులో జడ్జీగా నర్సిరెడ్డి చాలా మందికి పరిచయం. చదవులు నిమిత్తం వెళ్లి.. ఉద్యోగం కూడా చేస్తున్న తమ కూతురు ఇలా దుండగుడి కాల్పుల్లో చనిపోవడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## కన్నకూతురుని నరికిన ఉన్మాది

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**

పెద్దపల్లి,మే11(నమస్తే కూకట్‌పల్లి): జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో ఓ ఉన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. గుండ్ల సదానందం అనే వ్యక్తి తన కన్న కూతురును గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఆ తర్వాత అదే గడ్డలితో మరో దుకాణదారుడిపై దాడి చేశాడు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితుడిని పోలీసు వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. నిందితుడిని తామే శిక్షిస్తామంటూ పోలీసు వాహనానికి ముళ్ల కంపలు అడ్డం వేశారు స్థానికులు. ఈ క్రమంలో పోలీసులతో గ్రామస్థులకు వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసు వాహనంపై గ్రామస్తులు దాడి చేశారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా, నిందితుడు సదానందం గతంలో తన భార్యను ఉరివేసి చంపిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు.

## తెలంగాణలో దేశం గర్వించే పథకాలు

**- చామకూర మల్లారెడ్డి**

హైదరాబాద్,మే11(నమస్తే కూకట్‌పల్లి): తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ మేనమామలా ఉంటూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అందిస్తూ అండగా ఉంటున్నాడని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన కల్యాణలక్ష్మి కింద మంజూరైన 33 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఆడపడచులకు అండగా ఉంటున్నాడని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందడంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు.

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండల తాసీల్దార్ గౌరివత్సల, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు తుంగ ధర్మేందర్, ఆకిటి మహేందర్‌రెడ్డి, మోర విమలనాగరాజు, సుంకరి కవితజైహింద్‌రెడ్డి, అంకిరెడ్డిపల్లి ఎంపీటీసీ పందుగ కవితశశికాంత్, తటాకం నారాయణశర్మ, మండల సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, నాయకులు నాయకపు వెంకటేశ్, తటాకం భానుశర్మ, సుజాత, పందుగ శశికాంత్, కీసర ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ పాల్గొన్నారు.

## మోచ.. భారీ వర్ష సూచన

హైదరాబాద్,మే11(నమస్తే కూకట్‌పల్లి): ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోచ తుఫాన్ ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉక్కపోతతో సతమతమైన నగరవాసులకు ఈ వాన ఉపశమనాన్ని కలిగించింది. రాజేంద్రనగర్‌లో 2 సెం.మీలు, శాస్త్రిపురంలో 1.0 సెం.మీలు, బహదూర్‌పురలోని కిషన్‌బాగ్‌లో 8 మి.మీలు, గచ్చిబౌలి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 7.5 మి.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తుఫాన్ వల్ల రాగల మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. గ్రేటర్‌కు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు.

# రేషన్ డీలర్లూ.. సమ్మె ఆలోచన వద్దు

**సమస్యలపై 22న సమావేశం**

**రేషన్ సరఫరాలో ఇబ్బందులు రావొద్దు**

**సమీక్ష సమావేశంలో మంత్రి గంగుల**

హైదరాబాద్,మే11(నమస్తే కూకట్‌పల్లి): రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభు త్వం కట్టుబడి ఉన్నదని, ఈ నెల 22న రేషన్ డీలర్ల సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ లో తలపెట్టిన సమ్మె ఆలోచన విరమించుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం ఆయన రేషన్ డీలర్ల సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రేషన్ లబ్ధిదారులకు ఇబ్బంది రావొద్దని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏ ఒకరూ ఆకలితో అలమటించకూడదనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ సరార్ పేదలకు రేషన్ పంపిణీ చేపడుతున్నదని తెలిపారు. దాదాపు ప్రతి నెల 90 లక్షల కార్డులకు 1.80



లక్షల టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇందుకోసం ప్రతి నెల రూ.298 కోట్లు, ఏటా రూ.3,580 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో 17,220కు పైగా రేషన్ దుకాణాలు ఉండగా.. ఆయా డీలర్లకు నెలకు రూ.12 కోట్ల పైచిలుకు కమీషన్ అందజేస్తున్నామని తెలిపారు.

# మెగా టెక్స్‌టైల్ పార్కు.. ఆరంభ శూరత్వమే!

**వస్త్ర పరిశ్రమ ముఖం చూడని కంపెనీలు**

**22 కంపెనీలకు వచ్చింది కేవలం మూడే**

**'ఎంవోయూ' కంపెనీల కోసం ఎదురుచూపులు**

వరంగల్, మే11(నమస్తే కూకట్‌పల్లి): రైతులు, స్థానికులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు తీరు ఆరంభ శూరత్వంగా మారింది. పార్కు శంకుస్థాపన సమయంలో వేదికపై అగ్రిమెంట్లు చేసుకున్న కంపెనీలు ముఖం చాటేశాయి. మూడు కంపెనీలు మినహా మిగిలినవన్నీ కేవలం ఎంవోయూలు చేసుకొని పత్తా లేకుండా పోయాయి. దీంతో ఆరేళ్లుగా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది.

తెలంగాణ నుంచి గుజరాత్, మహారాష్ట్రలకు వలస వెళ్లిన వారిని తిరిగి తమ స్వస్థలాలకు రప్పించి వారికి స్థానికంగానే ఉపాధి కల్పించాలనే ఆలోచనే కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు బీజం పడింది. 2017 అక్టోబరు 22న దసరా రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లాలోని గీసుగొండ–సంగెం మండలాల సరిహద్దులో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 1350 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన వస్త్ర పరిశ్రమలో 22 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ప్రభుత్వంతో ఎంవోయుపై సంతకాలు చేశాయి. కానీ, ప్రస్తుతం 3 కంపెనీలే సంస్థలను ప్రారంభించేందుకు ముందుకొచ్చినట్టు పరిశ్రమల శాఖ అధికారులు అంటున్నారు. ఒప్పందాలు చేసుకున్న కంపెనీలు వస్త్ర పరిశ్రమల మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ముందుకు రావడం లేదు. మెగా వస్త్ర పరిశ్రమ పార్కు ఏర్పాటు కోసం దాదాపు 1,350 ఎకరాల భూమిని




తెలంగాణ రాష్ట్ర పరిశ్రమ మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్(టీఎసఐఐసీ) సేకరించింది. మెగా టెక్స్‌టైల్ పార్కు చుట్టు 29.5 కి.మీ.ల పొడవునా ప్రహరీ, ఫోర్‌లైన్ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కోసం రూ.1150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తే, ఇక్కడికి వచ్చిన కంపెనీలు మూడు మాత్రమే. ఇందులో గణేశ్ ఎకోపెట్, ఎకో టెక్ సంస్థలు మాత్రమే ఉత్పత్తిని ప్రారంభించగా కేవలం 100 మందికి మాత్రమే ఉపాధి లభిస్తోంది.



# రైతు పోరుబాట పాదయాత్ర

**నేడు తణుకులో చంద్రబాబు పర్యటన**

తణుకు,మే11(నమస్తే కూకట్‌పల్లి): టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పోరుబాట పాదయాత్రలో భాగంగా ఈనెల 12న తణుకు నియోజవర్గంలో పర్యటించనున్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఇరగవరం గ్రామంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి ఉదయం 8 గంటలకు చంద్రబాబు పాదయాత్ర ప్రారంభమవుతుంది. అక్కడనుండి రోడ్డు మార్గంలో రైతులను పరామర్శించుకుంటూ కష్టాలను తెలుసుకుంటూ కొనసాగుతుంది. ఉదయం 11 గంటలకు శ్రీ కన్య పెట్రోల్ బంక్ వరకు చేరుకున్న తర్వాత అక్కడ విశ్రాంతి తీసుకుంటారు. తిరిగి సాయంత్రం మూడు గంటలకు పాదయాత్ర ప్రారంభం అవుతుంది. ఈ పాదయాత్ర చేసుకుంటూ తణుకు పట్టణ మీదుగా మైత్రి గా÷–డ్గ÷న్స్ మున్సిపల్ కార్యాలయం నరేంద్ర సెంటర్ వెంకటేశ్వర థియేటర్ సెంటర్ తణుకు మీదగా ఆకుల శ్రీరాములు డిగ్రీ కళాశాల వద్ద 6 గంటలకు జరిగే చేరుకుంటారు. చంద్రబాబు పర్యటన ద్వారా రైతులు భరోసా కల్పించనున్నారు. ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను స్వయంగా కలుసుకుని వారి కష్టాలను తెలుసుకుని రైతు భవిష్యత్‌కు అండగా నిలవాలని పర్యటన చేయనున్నారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం యంత్రాంగం కనీసం పట్టించుకున్న సందర్భాలు లేవు. చంద్రబాబు దువ్వ పర్యటన తర్వాత రైతుకు అవసరమైన గోనె సంచులు, ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా రైతులకు మరింత భరోసా ఇవ్వాలని పోరుబాట ద్వారా 12 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, మధ్యలో రైతులతో మాట్లాడి వారి పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకుంటారు. ఈ మేరకు చంద్రబాబు పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు చేశారు.

÷ఎరువారం సాయంత్రం ఉండవల్లి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి తణుకు మండలం దువ్వ, తణుకు మీదుగా ఇరగవరం చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు పోరుబాట పాదయాత్ర ప్రారంభమవుతుంది. ఇరగవరం రైస్‌మిల్ వద్ద అల్పాహారం అనంతరం గోటేరు రోడ్, కె.ఇల్లింద్రపర్రు రోడ్ వరకు పాదయాత్ర సాగుతుంది. మధ్యాహ్నం 12.30 గంటలకు శ్రీకన్య పిల్లింగ్ స్టేషన్ ఇరగవరం రోడ్ వద్ద భోజన విరామం అనంతరం ఇరగవరం కాలనీ మీదుగా తణుకు మున్సిపల్ కార్యాలయం, నరేంద్ర సెంటర్ మీదుగా సాయంత్రం ఐదు గంటలకు ప్లై ఓవరు మీదుగా తేతలి వై.జంక్షన్ చేరుకుని, బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## నవరత్నాల్లో భాగంగా పేదలకు ఇళ్లు

**ఉచితంగా ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం**

**గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన పేదలకు లబ్ది**

**పురపాలక పట్టణాభివృద్ధిపై సమీక్షలో సిఎం జగన్**

అమరావతి,మే11(నమస్తే కూకట్‌పల్లి): నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కింద అమరావతిలో ప్రభుత్వం ఉచితంగా ఇళ్లపట్టాలు ఇవ్వనుంది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన పేదల సొంతింటి కల దీనితో సాకారం కానుంది. ఇది ఇళ్లు లేని నిరుపేదల చిరకాల కోరికను నెరవేర్చే



బృహత్తర కార్యక్రమంటూ సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖపై ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను వెంటనే పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 50 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్ కు అధికారులు వివరించారు. 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొత్తం 21 లే అవుట్లలో పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయనుంది. గుంటూరు జిల్లాకు చెందిన లబ్దిదారులకు 10 లే అవుట్లలో, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్దిదారులకు 11 లే అవుట్లలో ఇళ్ల పట్టాలు అందించనుంది.ఈ స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని, జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవలింగ్ పనులు ముగిశాయని అధికారులు వెల్లడించారు. దాదాపు 180 కిలోమీటర్ల మేర అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసే పనులుకూడా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణం కూడా పూర్తవుతోందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంతో ఈ భవనం అందుబాటులోకి వస్తోందని, 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన కూడా జరుగుతోందని అధికారులు వివరించారు. సీఐటీఐఐఎస్ కార్య క్రమం కింద చేపడుతున్న పనులనూ వివరించిన అధికారులు.. దాదాపు 12 అర్బన్ ప్రాంతాల్లో ఈ పనులు చేపడుతున్నామని వివరిం చారు. టిడ్కో ఇళ్లలో ఫేజ్–1కు సంబంధించి 1,50,000 ఇళ్లలో ఇప్పటికే 1.39 లక్షలు పూర్తయ్యాయని.. 30 ప్రాంతాల్లో 51, 564 ఇళ్లు అప్పగి ంచామని అధికారులు వెల్లడించారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. రెండో విడతకు సంబంధించిన 1,12,092 ఇళ్లను సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో లబ్దిదారులకు అందిస్తామని వివరించారు. గుడివాడలో 8,912 టిడ్కో ఇళ్ల పంపిణీకి సర్వం సిద్ధం చేస్తున్నామని.. జూన్ మొదటి వారంలో సీఎం చేతులమీదుగా ప్రారంభోత్సవం జరగుతుం దని తెలిపారు. విశాఖపట్నంలో బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. దీనికి అవసర మైన ప్రత్యేక యంత్రాలను బీచ్‌లో అందుబాటులో ఉంచాలతీ.. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సీఎం సూచించారు. పరిశుభ్రమైన బీచ్‌లతోనే పర్యాటక రంగం మరింత మెరుగుపడుతుందని తెలిపారు.

## రైతుల ఖాతాల్లో రూ.474 కోట్లు జమ

అమరావతి,మే11(నమస్తే కూకట్‌పల్లి): అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే పక్రియను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి చేసింది. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవల రూ.1,277 కోట్లను కేటాయించింది.

ధాన్యం నష్టపోయిన 32,558 మంది రైతుల ఖాతాలకు మే 10 న రూ.474 కోట్లు జమ చేసినట్లు ఏపీ ఉన్నతాధికారులు తెలిపారు. దీంతో గత అయిదు రోజులుగా రైతులకు జమ చేస్తున్న నగదు బదిలీ పక్రియ పూర్తయింది. రికార్డు సమయంలో పంట నష్ట పరిహారం అందించామని అధికారులు చెబుతున్నారు.

# దైవ స్వరూపాలు

(కవిత)



గుండెల్లో గుప్పెడంత బాధను దాచుకొని
చెదరని చిరునవ్వుల్తో ఆత్మీయతను
అలంకరించుకొని పున్నమి చంద్రుడి దుస్తులు ధరించి
దవాఖానల్లో ఉన్న రోగుల గొంతులో అమృతం పోసి
బ్రతికించే దేవకన్యలు మీరు..!
నిరాశ, నిస్పృహలతో మంచాన పడ్డ రోగులకు
మనోధైర్యాన్ని నింపి మామూలు మనిషిని చేసిన
మనసున్న మహారాణులు మీరే..!
రోగులకు మీరు చేస్తున్న సేవాబంధం
అక్షర కుసుమాలతో అల్లుకున్న పద వాక్యాల బంధం
లాగా పుడమిపై వెలసిన కరుణా మాతృమూర్తులు మీరు..!
ఎల్లవేళలా సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క నర్సుకు మనస్పూర్తిగా ధన్యవాదలు తెలుపుకుంటూ..

(అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా)

రచన:
మంజుల పత్తిపాటి (కవయిత్రి )
డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ,ఆలేరు
యాదాద్రి భువనగిరి జిల్లా
9347042218

# నేటితో ముగియనున్న టీఎస్ ఐసెట్-2023 గడువు

**హనుమకొండ మే 11 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్ లో (ఎంపిక చేసిన కేంద్రాల్లో) నిర్వహించు టీ ఎస్ ఐసెట్- 2023 ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు సమర్పించు గడువు నేటితో అంటే మే నెల 12 తో ఎటువంటి అపరాధ




రుసుము లేకుండా ముగియనున్నట్లు కన్వీనర్ ఆచార్య పి. వరలక్ష్మి తెలిపారు. రూ 250 అపరాధ రుసుముతో మే 15 వ తేది వరకు, రూ 500/- అపరాధ రుసుము తో మే 18 వ తేది వరకు గడువు ఉనట్లు తెలిపారు. అభ్యర్థులు ఎవైన మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే మే 12 మరియు 15 వ తేదిల్లో చేసుకోవచ్చు అని ఆమె తెలిపారు.



జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది వేణు మాధవ్ తండ్రి, లక్ష్మీపూర్ మాజి సర్పంచ్ రాధకిష్టయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఆయన వెంట బి.ఆర్.ఎస్. నాయకులు సమిండ్ల శ్రీనివాస్, సుమన్ రావు, తదితరులున్నారు.

# పారిశుధ్య కార్మికులకు రాగి మాల్ట్ (జావా) పాకెట్స్ పంపిణి

**చేసిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో టవర్ వద్ద తెల్లవారుజామున మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాగి మాల్ట్ (జావా) పాకెట్స్ పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వేసవి కాలంలో పట్టణంలోని వీధులు, డ్రైనేజీలు శుభ్రం చేసి, ప్రజలందరికీ ఆరోగ్య ప్రదాతలుగా నిలిచే




కార్మికులకు ఎంతో శక్తి అవసరమనీ, వారికి శక్తి ఆరోగ్యము కొరకు ఈ రాగి మాల్ట్ పాకెట్స్ సుమారు 350 మందికి నెల సరిపడా పంపిణి చేయడము జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కప్పల శ్రీ కాంత్, వూటురి శ్రీకాంత్, శ్రీనివాస్, జైశెట్టీ రాజశేఖర్, సామ ఉమాపతి, గుడికందుల ప్రసాద్, పాల్టేపు భూమేశ్వర్, నంద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపులో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం

- **రాష్ట్రానికి కెసిఆర్ చీడలా దాపురించారు**

జగిత్యాల మే 11 (ప్రజామంటలు): బూత్ స్థాయి కార్యకర్తల శిక్షణ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు సైనికుల్లా పని చేయాలి. దేశ రాజకీయాల్లో కెసిఆర్ ను మించిన అవకాశ వాది లేరు. బీజేపీ మత విద్వేషాలు రెచ్చగోడుతు పబ్బం గడుపు కుంటుంది. కాంగ్రెస్ డిక్లరేషన్ ను ప్రతి గడపకూ చేర్చాలి.

**యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు బూత్ స్థాయిలో శిక్షణ:**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని దేవిశ్రీ గార్డెన్స్ లో యూత్ జో డో..బూత్ జోడో నినాదంతో బూత్ స్థాయి కార్యకర్తల శిక్షణ కార్యక్రమం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు అధ్వర్యంలో నిర్వహించారు. ప్రియాంక గాంధీ విసుదల్ చేసిన మేనిఫెస్టో పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.







ప్రజలకు, నాయకుల మధ్య వారధి కార్యకర్తలు..

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు చేపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తి చూపుతూ.. ప్రజలకు చేరవేయాలి.. కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు రోజుకు ఒక గంట సమయం కేటాయిస్తే..రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమనీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ అర్హత, నైతికత కోల్పోయాడు.**

తెలంగాణ సాధన విద్యార్థులు, యువకుల బలి దానాలతో ఏర్పడిన తెలంగాణ లక్ష్యం నీరు గారిపోయింది. రాష్ట్రం ఏర్పడినప్పుడు రు. 60 వేల కోట్లు ఉంటే, ప్రస్తుతం రు. 5 లక్షల కోట్ల అప్పు చేశారు. పుట్టబోయే ప్రతి బిడ్డ 1,25,000 అప్పుతో పుడుతున్నాడు. బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని గెలిపిస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. 2022-23 లో బిశ్వాల్ కమిటీ ప్రకారం 1,91,000 ఉద్యోగాలు ఉన్నాయని, 80 వేల ఉద్యోగాలు ప్రత్యక్షం భర్తీ చేస్తామనీ సంవత్సరం గడుస్తున్న ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. టీఎస్పీఎస్సీ ప్రశ్న పాత్రలు అంగట్లో అమ్మకానికి పెట్టారనీ ధ్వజమెత్తారు. ఉద్యోగాల భర్తీనీ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తూ, నిరుద్యోగుల ఆశల పై నీళ్లు జల్లుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుండి నిరుద్యోగుల యువతకు ఆత్మస్థైర్యం కల్పించడానికి రు. 4,000 భృతి ఇస్తాం. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. కాంగ్రెస్ మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెల్లాలి. 2014 ఎన్నికల్లో సంవత్సరానికి 2 కోట్లు భర్తి చేస్తామన్నారు. పీ.ఎం. మోడీ ఎన్ని కోట్ల ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలనీ డిమాండ్ చేశారు. అదాని సంపద పెంచేందుకు మోడీ పని చేస్తున్నారనీ ధ్వజమెత్తారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సిలిండర్ ధర పెరిగితే సామాన్యుడి పై భారం పడకుండా రాయితీ కల్పించామని గుర్తు చేశారు. రు. 500 లకే సిలిండర్ ఇస్తామన్నారు. మత విద్వేషాలను రెచ్చగోడుతు బీజేపీ పబ్బం గడుపుతొంది. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కాదు. సామాజిక వెనకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు.

**దళిత బంధు ఎవరు లబ్ది పొందుతున్నారో... చర్చించాలి.**

జనాభా ప్రాతిపదికన నిధులు వెచ్చించాలని సోనియా గాంధీ చట్టం రూపొందిచారు. సీఎం కెసిఆర్ జనాభా ప్రాతిపదికన కేటాయించిన ఎస్సీలకు రు.30 వేల కోట్లు, ఎస్టీ లకు రు.20 వేల కోట్లు ఖర్చు చేయకుండా దళితులను మోసం చేస్తున్నారు. కెసిఆర్ ఏంఐఎం, బీజేపీ తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వెనకాడరు. బీజేపీ, బీఆర్ఎస్ చుట్టాలు. బీజేపీ తో సంబంధం లేని ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి. ప్రజలకు సేవ చేసేందుకు అధికారం కోరుకుంటున్నాం. గ్రామస్థాయిలో కమిటీలు వేయాలి. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుంది అని భరోసా ఇచ్చారు. బీజేపీ నాయకులు సోషల్ మీడియా తో లేనిది ఉన్నట్టు ప్రజలను తప్పు దోవ పాటిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పులను సరిదిద్దుకుని, పార్టీ నీ గ్రామస్థాయి లో పటిష్టం చేయాలి. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న అంశాన్ని కెసిఆర్ కాపీ కొట్టి, నిరుద్యోగ భృతి అందించడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుంది. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు తెలియ చెప్పాలి. ప్రతి కార్యకర్త ఇంటి పై జెండా ఎగుర వేయాలి. యూత్ కాంగ్రెస్ యాప్ తో భవిషత్ లో యాప్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలు సమన్వయం చేయనున్నామన్నారు. సన్నిహితులు, బంధువులను ముందుగా బూత్ జోడో లో చేర్చాలి అని సూచించారు. ప్రతి రోజు సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ కార్యక్రమాలు షేర్ చేస్తూ, ప్రజలకు చేర్చాలి. గ్రామ స్థాయిలో సైనికుల్లా పని చేసే యువకులను ఎంపిక చేయాలి. రాబోయే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించి, కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పర్చాలి. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని చెబుతూ, ఇంటింటికీ వెళ్లి చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి, ఏ.ఐ.సీ.సీ. సెక్రెటరీ, సురభి, అర్పిత, శ్రీనివాస్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పిసిసి ఎన్.ఆర్.ఐ. సెల్ రాష్ట్ర కన్వీనర్ చాంద్ పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపెల్లి దుర్గయ్య, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, కృష్ణారావు, బాపు రెడ్డి, సింహ రాజు ప్రసాద్, మహిపాల్, శంకర్, జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజక వర్గాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి

- **పిర్యాదుదారులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి**
- **డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించాలి**
- **వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి**
- **వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ భాస్కర్. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%శ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని





డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ధర్మపురి సి.ఐ కోటేశ్వర్ ఎస్సై నరేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరుకాపు కళ్యాణ మండపానికి నిధులు మంజూరు

- **ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సంఘ సభ్యులు**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** జగిత్యాల మున్నూరు కాపు సంఘానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రూ.30 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మున్నూరుకాపు కళ్యాణ మండపనికి మంజూరైన 30 లక్షల ప్రొసిడింగ్ లెటర్ కమిటీ సభ్యులకు అందజేశారు. మన జగిత్యాల జిల్లా మద్దునూర్ కు చెందిన రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధులు నుంచి రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగింది. నిధులు మంజూరు చేసిన దామోదర్ రావు కు, మరియు నిధుల మంజూరీ కి కృషి చేసి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘ నాయకులు ఈసందర్భంగా ఎమ్మెల్యే కు పూల బొకే ఇచ్చి, శాలువా సత్కరించి ఇంత పెద్ద మెత్తంలో నిధులు మంజూరు ఇచ్చినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేందర్, కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్, కౌన్సిలర్లు సమిండ్ల శ్రీనివాస్, కూసరి అనిల్, పిట్ట ధర్మరాజు, చుక్క నవీన్, కొలగాని సత్తన్న , కూతురు శేఖర్, దావ సురేష్, దీటి అంజయ్య ,హరి అశోక్ కుమార్, వొడ్నాల రాజశేఖర్, కాశెట్టి తిరుపతి, బైరం హరికిరణ్, తూంగురి సురేష్, అంగలి రాజం, చిక్కుల భూమయ్య, ఆడప గంగన్న, చిట్ల రవి, ములాసపు రాజన్న, కొలగాని మధుసూదన్, గోవిందుల రాజన్న, జంగిలి మల్లికార్జున్, మంగళారపు



మహేష్, నాడేపు శంకర్, గురునాథం మల్లారెడ్డి, నీరాటి గంగారెడ్డి, భారతపు లింగారెడ్డి, సిరిపురం రాజేశం, బండారి విజయ్, శీలం సురేందర్, శీలం ప్రవీణ్, అత్తినేని శ్రీనివాస్, కొలగాని శ్రీనివాస్, ఎనుగుల రాజేందర్, నీలి ప్రతాప్, తీగల సూర్య ప్రసాద్, కొలగాని రాజు, కొలగాని లచ్చన్న, తోట లక్ష్మన్ మరియు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు రూ. 50,116 విరాళం

**కొడిమ్యల మే 11 (ప్రజామంటలు):** కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు గ్రామానికి చెందిన కొండ. మోహన్ - లత, వారి కుమారుడు కోడలు అరుణ్ - సుష్మ , కూతురు అపర్ణ ల కుటుంబ సభ్యులు బొంబాయిలో



స్థిరపడినారు. అరుణ్ సుష్మ దంపతులు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడినారు . వారి స్వంత గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం నిర్మాణంలో ఉంది అని తెలుసుకొని ఆలయానికి వీరి కుటుంబం రూ. 50,116 రాజ పోషకులుగా విరాళం అందించినారు. విరాళం అందజేసిన దాతల కుటుంబానికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళా శాసనాములతో ఆశీర్వదించారు. దాతల కుటుంబమునకు గ్రామస్తుల తరఫున మరియు నిర్మాణ కమిటీ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడమైనది.

# ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో స్టేట్ 2వ ర్యాంక్ "జీ. నేహా 466/470"

**ఉత్తమ పలితాలు సాధించిన వాణి జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ వాణి జూనియర్ కళాశాల ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్థినిలు జీ. నేహా స్టేట్ 2వ ర్యాంక్ 466/470.



మార్కులతో, ఏ. చందన 464/470 స్టేట్ 4వ ర్యాంకు మరియు ఎం. సుప్రియ 464/470 స్టేట్ 4వ ర్యాంక్, టి. సాకేత్ స్టేట్ 7 వ ర్యాంక్ సాధించగా, బి.పి.సి. విభాగంలో లో స్టేట్ 2వ ర్యాంక్ సంద్ర సజిత్ 436/440, ఎన్. రచన 435/440 స్టేట్ 3వ ర్యాంక్ సాధించగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసుగంటి సుధాకర్ రావు, రాజేందర్ శర్మ, దామోదర్, సుదీర్, రంగారెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళపై జరిగిన దాడిపై పోరాటం అభినందనీయం

**హుమన్ రైట్స్ మహిళ సెల్ జాతీయ అధ్యక్షురాలు రానా తబస్సుం**

**ఖుతుబొద్దిన్ పాషా కు సన్మానం**

**మెట్ పల్లి మే 11 (ప్రజామంటలు):** జగిత్యాలలో ముస్లిం యువతి పై జరిగిన దాడికి వెంటనే స్పందించి యువతి రక్షణ కోసం పోరాటం చేసి న్యాయం జరిగేందుకు కృషి చేయడం అభినందనీయమని హుమన్ రైట్స్ మహిళ సెల్



జాతీయ అధ్యక్షురాలు రానా తబస్సు అన్నారు. గురువారం ఆమె పట్టణ మార్కాజి ఇంతేజామీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నివాసానికి వచ్చి ఆయనను సన్మానించి దాడి సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. రానా తబస్సు మాట్లాడుతూ.... న్యాయం వైపు నిలబడి పోరాటం చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సాదక్ హుస్సేన్, అబ్దుల్ నయీమ్, షేక్ ఫెరోజ్, రహీముద్దీన్, అస్లం, అజీజ్, ముదస్సిర్, జావిద్, ఇలియాస్, షేక్ సిరాజ్, సద్దాం, అబ్బాస్, ఎజాజ్ మతిన్, వసీం, నాజిమ్, తదితరులు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో దారుణం

**కూతురిని నరికి చంపిన మానసిక స్థితి సరిగా లేని తండ్రి**

**మంథని మే 11 (ప్రజామంటలు):** మండలం భట్టుపల్లి గ్రామంలో కన్న కూతురు రజిత (10) ను తండ్రి గుండ్ల సదయ్య గొడ్డలితో నరికి చంపాడు. అయితే గత కొంత కాలంగా సదయ్య మానసిక స్థితి సరిగా లేక గ్రామంలో



జనాలపై తరచుగా దాడులు చేస్తున్నాడని స్థానికులు తెలిపారు. నిందితున్ని తీసుకెళ్తున్న పోలీసు జీపుని అడ్డుకున్న గ్రామస్తులు. నిందితున్ని తమకి అప్పగించాలని తామే శిక్షిస్తామని వాగ్వాదానికి దిగారు. కూతురును చంపిన తర్వాత అదే గ్రామానికి మరో వ్యక్తి దూపం శ్రీనివాస్ పై దాడి కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** జగిత్యాల బస్సు డిపో దగ్గర ఆర్టీసీ బస్సులో జరిగిన సంఘటన కు సంబంధించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరుపుతున్నామని జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు. విచారణలో



భాగంగానే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ. అనిల్ ను ఈరోజు ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఎవరైనా చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిన్నమే 10 న జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్ పట్టణాల్లో 30 పోలీస్ ఆక్ట్ అమలును ఉల్లంఘించి ప్రజాజీవనానికి భంగం కలిగిస్తూ ధర్నాలు, రాస్తా రోకోలు చేసిన వారిపై జిల్లా వ్యాప్తంగా 6 కేసులు నమోదు చేయడం జరిగింది అని వీరందరిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిపై కఠినంగా ఉంటామని శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న జిల్లా పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# బేగంపేట బ్రాహ్మణవాడీలో దారుణం

**ఇంట్లో లేని సమయంలో కూల్చివేత**

**న్యాయం చేయని పక్షంలో తమకు చావే గతి**

**సికింద్రాబాద్ మే 11 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ బేగంపేట బ్రాహ్మణవాడిలో దారుణం చోటు చేసుకుంది. బ్రాహ్మణవాడి బస్తీలో నివసిస్తున్న తమ ఇంటిని కొంత మంది బిల్డర్ అనుచరులు రాత్రి వచ్చి కూల్చివేశారని పద్మ, వెంకటేశ్ దంపతులు గురువారం మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.



తమ ఇంటికి సంబందించిన కేసు గత 8 ఏండ్లుగా కోర్టులో నడుస్తుందని, అయినప్పటికీ బిల్డర్ అనుచరులు ఆక్రమంగా తాము లేని సమయంలో వచ్చి ఇల్లును కూల్చివేశారని కన్నీరు మున్నీరయ్యారు. స్థానిక కార్పొరేటర్ కు తమ కష్టాలను చెప్పుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోయారు. పత్రికలు, ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తమకు చావే గతి అని పద్మ, వెంకటేశ్ లు ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డుపై వాహనాలను అడ్డుపెట్టి ఆందోళన చేస్తున్న రైతులు

**గొల్లపల్లి మే 11 (ప్రజామంటలు):** మండలంలోని దట్నూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రైతులు రోడ్డెక్కి గురువారం ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. మండలంలోని దట్నూరు రైతుల సౌకర్యార్థం చిలువ్వ కోదూర్ చౌరస్తా సమీపంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో చందోలి సింగిల్ విండో ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళను నిర్వహిస్తున్నారు. అయితే కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప వరి ధాన్యం ను తూకం వేయడం లేదంటూ రైతులు ఆరోపిస్తూ తీవ్ర అసహనం చెందారు. ఈ క్రమంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వారి ధాన్యం కొనుగోలు నత్తనడకన ఆలస్యంగా నడుస్తున్నాయని వాన వస్తే ఎవరు బాధ్యులు అంటూ రైతులు నిర్వాహకులను నిలదీశారు దీంతో చందోలి సింగిల్ విండోస్ సిబ్బంది మమ్మల్ని నిలదీస్తారా మీ సంగతి చూద్దామంటూ రైతులపై దురుసుగా మాట్లాడారని రైతులు ఆరోపించారు దీంతో రైతులు తీవ్ర ఆగ్రహంతో జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై స్థానిక చిల్వాకోదూర్ చౌరస్తా సమీపంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు సుమారు గంటపాటు రోడ్డుపై ఆందోళన నిర్వహించడంతో రోడ్డుపై వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు తీవ్ర అలసత్వంను ప్రదర్శిస్తున్నారని తప్ప తాలు పేరిట తేమ శాతం అధికంగా ఉందంటూ రైతులను నానా రకాలుగా ఇబ్బందుల గురి చేస్తూ వరి ధాన్యం కొనుగోలను సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. తమ పట్ల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని తమ పంటను త్వరగా కొనుగోలు చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు కేంద్రంను ప్రారంభించారు తప్ప వరి ధాన్యమును తూకం వేయడం లేదని ఏమైనా అంటూ తేమ శాతం అధికంగా ఉందంటూ తప్ప తాలూ పేరిట నానా యాగి చేస్తూ రైతులను మానసికంగా వేధిస్తున్నారంటూ రైతులు ఆరోపించారు. ఆరుగాలంకష్టించి పండించిన పంట వానొచ్చి వరదొచ్చి నీటి పాలైతే తమకు దిక్కెవరని



అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి తరలివచ్చి రైతులతో మాట్లాడినప్పటికీ ఫలితం లేకపోవడంతో సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి స్పష్టమైన హామీ ఇవ్వడంతో రైతుల ఆందోళనను విరమించారు.

# మాత శిశు కేంద్రములో శిశు మృతి

- **కుటుంబ సభ్యుల ఆందోళన**
- **బిజెపి నాయకులు మద్దతు**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఓవైపు తెలంగాణ రాష్ట్ర సర్కారు ప్రభుతాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు



పన్నాల తిరుపతి రెడ్డి తదితరులతో కలిసి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్. ఈ కార్యక్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటీ వెంకటేష్, సామల సతీష్, మోహన్ రెడ్డి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగు న్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఎలా వ్యవహిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమ ఉధృతికి పునాది 'ధర్మపురి'

- **మహిళా కమిషన్ చైర్ పర్సన్, సునీతా లక్ష్మారెడ్డి**

**ధర్మపురి మే 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ధర్మపురి క్షేత్రం సుప్రసిద్ధ తీర్థ క్షేత్రమని, కోరిన కోర్కెలు తీర్చేందుకు ఇచ్చట వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి దర్శన భాగ్యం పురాకృత సుకృతమని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామిని చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఆరుగురు కమిటి సభ్యులు దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం గావించారు. దేవస్థానం పక్షాన శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఇచ్చి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి సభ్యులు అక్కనపల్లి సురేందర్, వేముల నరేష్, స్థంభంకాడి మహేష్, చుక్క రవి, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, అర్చకులు నంబి నరసింహ మూర్తి, బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వాస్తవంగా 2003 పుష్కరాల సమయంలో క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో శత



చండీ సహిత ఋగ్వేద సంహితా యాగం నిర్వహించడం జరిగిందని, ధర్మపురి లాంటి గోదావరీ తీర క్షేత్రాలపై నాటి ప్రభుత్వం అనుసరించిన వైఖరి పై పోరాటానికి ఆ నాటి కార్యక్రమాలు వూతం అందించాయని గుర్తు చేశారు.

# తన భర్తకు న్యాయం చేయాలని ఎస్సై అనిల్ భార్య

- **మీడియా ముందు ఆవేదన**
- **మీరు హిందువులు మా ప్రక్కన కూర్చోవద్దు**
- **మా అన్నయ్య రౌడి షీటర్...**
- **మీ అంతు చూస్తా... అని బెదిరింపు**

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** బుధవారం జరిగిన బస్సు సంఘటనలో మైనార్టీ మహిళ పై రూరల్ ఎస్సై అనిల్ కుమార్ దాడి చేశారంటూ వచ్చిన వార్తలను ఖండిస్తూ మైనార్టీ మహిళ వైపు నుండి చూసాం ఇప్పుడు ఎస్సై అనిల్ భార్య సంధ్య మీడియాతో తన ఆవేదన పంచుకున్నారు. మేము బస్సులో సీట్లు లేకపోవడంతో మైనారిటీ మహిళల ప్రక్కన కూర్చొని మా కొడుక్కి పాలు ఇస్తుండగా మీరు హిందువులు. మా ప్రక్కన కూర్చోవద్దు అంటూ నన్ను బూతులు తిడుతూ మా అన్నయ్య రౌడి షీటర్ అంటూ మిమ్మల్ని బస్ దిగిన వెంటనే మీ అంతు చూస్తామని... నాపై తల్లికూతుర్లు దాడి చేశారని, చేతిపైన ఉన్న గాయాలు చూపెడుతూ తన భర్త అనిల్ ఎలాంటి దాడి చేయలేరని తనకు ప్రాణహాని ఉందని తాను తన భర్తకు ఫోన్ చేశానని అందుకే వచ్చాడని కేవలము ముస్లిం హిందువులని గొడవలు చేస్తున్నారని తనకు ముస్లింలపై ఏదైనా చెడు అభిప్రాయం ఉంటే ముస్లిం ప్రక్కన ఎందుకు కూర్చుంటానన్నారు. తన భర్త పై కక్ష తోనే ఇలా చేస్తున్నారని తన భర్త ను సస్పెండ్ చేయడంతో తల్లిదండ్రులు, భార్య రోదిస్తూ అనిల్ కు న్యాయం చేయాలని మీడియా ముందు తన గోడు వెళ్ళబోసుకున్నారు.



# మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎస్.ఐ. పై చర్య తీసుకోండి

**కాంగ్రెస్ మైనార్టీ నాయకుల డిమాండ్**

**కరీంనగర్ మే 11 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన షేక్ ఫర్హా అనే పి.జి. విద్యార్థిని జగిత్యాల రూరల్ ఎస్.ఐ. అనీల్ కుమార్ కొట్టిన సంఘటన విషయంపై ఈ రోజు జిల్లా కాంగ్రెస్ మైనార్టి సెల్ అధ్యక్షుడు



మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్.పి. ని కలసి, తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటున్న అధికారులు ఇలా తన భార్య చెప్పుడు మాటలు విని ఒక మహిళ అని కూడా చూడకుండా, గుండా గిరి చేసి కొట్టి, తిట్టడం చాలా బాధాకరమని, ఇలాంటి పోలీస్ అధికారులపై చట్టపరమైన, శాఖాపరమైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెహాల్ అహ్మద్, లయిక్ ఖాద్రి, మొహమ్మద్ కలీమొద్దీన్, చాంద్ పాష, అబ్దుల్ కరీం (మున్ను), యండి ఫేరోజ్ ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## డా. దివ్య, డా. వెంకటేష్ ల వివాహ వేడుక పాల్గొన్న ఈటెల రాజేందర్, సిహెచ్ విద్యాసాగర్ రావు

**కోరుట్ల టౌన్ మే 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల ఫంక్షన్ హాల్ లో బిసి నాయకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాదులు బోయిని భాగ్యశ్రీ సత్యనారాయణ కూతురు డా. దివ్య, డా. వెంకటేష్ వివాహ వేడుకలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హుజూరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు ఈటెల రాజేందర్, కరీంనగర్ మాజీ జడ్పి





ఛైర్మన్ తుల ఉమ రాజేందర్ పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో సీనియర్ పాత్రికేయులు, బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ, బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, పట్టణ పాత్రికేయులు శ్రీనివాస్ సాజీద్, ముబిన్, రాజేందర్, ముసావీర్, తొగిటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ వైఎంసీఏలో బాస్కెట్ బాల్ టోర్నమెంట్

**సికింద్రాబాద్ మే 11 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ వైఎంసీఏ లో ఈనెల 19, 20 తేదీల్లో మైరా స్పోర్ట్స్ గోట్స్ ఆధ్వర్యంలో రెండవ బాస్కెట్ బాల్



టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. అద్భుతమైన నైపుణ్యాలు, గట్టి పోటీ, గొప్ప అథ్లెటిసిజం ప్రదర్శనలతో కూడిన తమ రెండవ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ను వీక్షించడానికి గాను క్రీడా అభిమానులు తమ పేర్లను ఇన్స్టాగామ్ పేజీ @myrasportsgoats లో నమోదు చేసుకోవాలని కోరారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో అక్రమ ప్రైవేట్ వాహనాల తనిఖీ

**కోరుట్ల టౌన్ మే 11 (ప్రజామంటలు):** ఆర్టీసీ మరియు రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ప్రైవేట్ వాహనాలు (ఆటో,జీపు, టాటాఏసీ,) తనిఖీనీ కోరుట్ల - రాయికల్ రూట్లో నిర్వహించి సరియైన పత్రాలు లేని మరియు పరిమితికి మించి



ప్రయాణికులను తీసుకు వెళ్ళుచున్న 30 వాహనాలను చెక్ చేసి 06 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా సుమారుగా రూ. 70,000/- జరిమానా విధించడం జరిగింది. అలాగే సీజ్ చేసిన టాటా మ్యాజిక్, ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సుమారుగా 30 మంది వరకు కోరుట్ల మరియు రాయికల్ వైపు వెళ్తున్న బస్సులలో ఎక్కించి పంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, వారి బృందం, డిపో మేనేజర్ లక్ష్మి ప్రసున సిబ్బంది పాల్గొన్నారు.


# అల్లుకు అవార్డు ఫంక్షన్

## అకస్మాత్తుగా స్టేజీపై అర్జున్ టీచర్

మన జీవితంలో.. ఉన్న తీపి గుర్తుల్లో ఏదో ఒకటి.. ఎవరో ఒకరు.. ఒక్కసారిగా కళ్లముందు కదిలితే ఎలా షాక్ అవుతామో.. అలాగే ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ షాకయ్యారు. 30 ఏళ్ల క్రితం తనకు చదువు చెప్పిన టీచర్‌ని ఒక్కసారిగా స్టేజ్‌పై చూడటంతో.. అల్లు అర్జున్ ఒక్కసారిగా షాకయ్యారు. ఆ తర్వాత వెంటనే తేరుకుని రెండు చేతులు జోడించి.. వంగి ఆమె కాళ్లకు నమస్కారం చేశారు. ఈ ఘటన రీసెంట్‌గా చెన్నైలో బిహైండ్‌వుడ్స్ అవార్డుల వేడుకలో జరిగింది. 'గోల్డెన్ ఐకాన్ ఆఫ్ ఇండియన్ సినిమా'గా అల్లు అర్జున్ ఈ అవార్డుల వేడుకలో అవార్డును సొంతం చేసుకున్నారు. రెహమాన్ చేతుల మీదగా అల్లు అర్జున్ ఈ అవార్డు అందుకున్నారు. అనంతరం, అల్లు అర్జున్‌ను సర్‌ప్రైజ్ చేసేలా.. 3వ తరగతి చదివే రోజులలో బన్నీకి పాఠాలు చెప్పిన స్కూల్ టీచర్ వేదికపైకి తీసుకువచ్చారు. ఆమెను చూసి.. మరోసారి బన్నీ తన బాల్యంలోకి వెళ్లివచ్చారు. టీచర్ మాట్లాడుతూ..నా కొడుకులాంటి వాడి గురించి నేనేం చెప్పేది. మంచి హీరోగా పేరు తెచ్చుకుని.. మా టీచర్లందరికీ గర్వకారణం అయ్యాడు. ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి.. ఎందరెందరో ప్రజల అభిమానానికి పాత్రుడయ్యాడు. మేము తనని ఎప్పుడూ అర్జున్ అని పిలవలేదు.. అల్లూస్ అని పిలిచేవాళ్లం. పుట్టడమే డ్యాన్సింగ్ షూస్‌తో పుట్టాడనిపిస్తుంది. తనని చూసి ఎంతో గర్వపడుతున్నాను. ఇలాగే ప్రజలను ఇంకా ఆనందపరుస్తూ ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను..' అని అన్నారు. అనంతరం బన్నీ మాట్లాడుతూ.. 'ఈమె పేరు అంబికా కృష్ణన్. మూడో తరగతిలో నా జాగ్రఫీ టీచర్. నేను చదువుకునే క్రమంలో ఎంతోమంది టీచర్స్ నాకు పాఠాలు చెప్పారు. కానీ, వారందరిలో ఈ టీచర్‌కే ప్రథమస్థానం ఇస్తాను. క్లాస్‌లో 50 మంది విద్యార్థులు ఉంటే నాదే లాస్ట్ ర్యాంక్. అంత పూర్ స్టూడెంట్‌ని నేను. అయినా కూడా ఆమె ఎప్పుడూ నన్ను తిట్టలేదు. అర్జున్.. జీవితం అంటే చదువు ఒక్కటే కాదు.. జీవితం అనేది ప్రతి ఒక్కరికీ వరం. దాన్ని అర్థం చేసుకున్నప్పుడు నువ్వు కూడా తప్పకుండా ఉన్నత శిఖరాలకు వెళ్తావని అనేవారు. ప్రతి టీచర్ ఇలా



ఉండాలని నేను కోరుకుంటాను. ఆమెను ఈరోజు ఇలా చూస్తుంటే నాకెంతో సర్‌ప్రైజింగ్‌గా ఉంది. నాకు చిన్నప్పటి నుంచి స్ఫూర్తి నింపేలా చిన్న చిన్న కోట్స్ రాయడం అలవాటు. అలా నాకు మా టీచరే స్ఫూర్తి' అని తన టీచర్‌కు అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




# అమరావతికి అటు ఇటు !

## మహేశ్ త్రివిక్రమ్ సినిమా టైటిల్‌పై చర్చ

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా టైటిల్ ని కృష్ణ జయంతి సందర్భంగా రివీల్ చేయబోతున్నారు. ఇప్పటికే టైటిల్ విషయంలో త్రివిక్రమ్ ఒక నిర్ణయానికి వచ్చాడని ఆ విషయాన్ని అధికారికంగా కృష్ణ జయంతి సందర్భంగా ప్రకటించబోతున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'అమరావతికి అటు ఇటు' అనే టైటిల్ ని ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతి పేరు ఆ మధ్య ప్రముఖంగా చర్చ జరిగింది. అమరావతి అనే టైటిల్ తో ఒక సినిమా వచ్చింది.. దాంతో అమరావతికి అటు ఇటు అంటూ ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా టైటిల్ కారణంగా రాజకీయ దుమారం రేగే అవకాశాలు ఉన్నాయి అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఇష్యూ ఏపీ అధికార పార్టీ వైకాపా ను కాస్త ఇబ్బంది పెడుతున్న మాట వాస్తవం. వైజాగ్ కి రాజధానిని తీసుకు వెళ్లాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఉంటే అమరావతి ప్రాంత రైతులు మాత్రం ఇక్కడే రాజధాని ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో మహేష్ బాబు సినిమా కు రాజధానికి అటు ఇటు అంటూ టైటిల్ ను పెట్టడం వల్ల కచ్చితంగా రాజకీయంగా చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి. వచ్చే సంవత్సరం ఎన్నికలు జరగబోతున్నాయి... ఎన్నికలకు సరిగ్గా మూడు నాలుగు నెలలు ముందు ఇలాంటి టైటిల్ తో సినిమా వస్తే వైకాపా నుంచి ఎలాంటి స్పందన వస్తుంది అనేది చూడాలి. ఇప్పటి వరకు అమరావతికి అటు ఇటు అనే టైటిల్ ను అనుకుంటున్నారు కానీ.. ప్రకటించే సమయంకు మరేదైన టైటిల్ తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదు. ఈసారి కూడా 'అ' సెంటిమెంట్‌ని ఫాలో అవ్వాలంటే అమరావతి టైటిల్ నే ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ సెంటిమెంట్ ని బ్రేక్ చేసే అవకాశాలు కూడా లేకపోలేదు.

# ఉస్తాద్‌గా పవన్ కళ్యాణ్ లుక్స్

ఇది కదా పవన్ కళ్యాణ్ లుక్ అంటే.. ఇది కదా పవర్ స్టార్ స్క్రీన్ ప్రెజెన్స్ అంటే.. లవ్ యూ పవన్ అన్నా.. లవ్ యూ హరీష్ అన్నా. ఇది ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నుండి వినిపిస్తున్న మాటలు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ తో ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుండి పవన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవుతోంది. పవన్ పవర్ఫుల్ లుక్ లో ఉన్నఈ పిక్ కు ఫ్యాన్స్ నుండి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. పవన్ ను ఎలా చూపించాలో హరీష్ కు మాత్రమే తెలుసంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరైతే.. పవన్ కళ్యాణ్ ను మేము ఎలా చూడాలనుకుంటున్నామో అలాగే ప్రెజెంట్ చేసావ్.. ఫస్ట్ లుక్ నెక్స్ట్ లెవల్ అంటూ హరీష్ శంకర్ పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఈ తాజా లుక్ తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇక ఈ సినిమా కూడా గబ్బర్ సింగ్ లాగే మరో బ్లాక్ బాస్టర్ గా నిలవడం ఖాయమని ట్రేడ్ వర్గాల నుండి వినిపిస్తున్న మాట. మరి మరోసారి పోలీస్ పాత్రలో కనిపించనున్న పవన్.. ఉస్తాద్ భగత్ సింగ్ తో ఇంకెన్ని కొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి మరి. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'గబ్బర్‌సింగ్' చిత్రం విడుదలై 11 ఏళ్లు పూర్తయింది. పదేళ్ల తర్వాత పవన్‌కు భారీ విజయాన్ని అందించిన చిత్రమిది. దర్శకుడిగా ఓ పెద్ద హీరోతో సినిమా అవకాశం అందుకుని బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఓ విశేషం. మళ్లీ 11 ఏళ్ల తర్వాత ఈ కాంబినేషన్ సెట్ అయింది. తాజాగా పవన్‌కల్యాణ్ – హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం తెరకెక్కుతోంది. వీరిద్దరి కాంబోలో వచ్చిన గబ్బర్‌సింగ్' విడుదలై 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాజా చిత్రానికి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను సర్‌ప్రైజ్ అభిమానులకు అందించనున్నారు.





# కేరళ స్టోరీతో మళ్లీ ఓ వెలుగు

## ఆదాశర్మ నటనకు సర్వత్రా ప్రశంసలు

ది కేరళ స్టోరీ మూవీ ఎన్ని వివాదాలకు దారి తీసిందో తీస్తూనే ఉందో చూస్తూనే ఉన్నాం. పలు రాష్ట్రాలు ఈ సినిమా పై బ్యాన్ విధించగా.. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ప్రత్యేక పన్ను రాయితీలు ఇచ్చాయి. కేరళ కు చెందిన 32 వేల మంది యువతుల కు జరిగిన యదార్థ ఘటనలక ఆధారంగా ఈ సినిమా తెరకెక్కించినట్లు చెప్పుకొచ్చింది. అలా ది కేరళ స్టోరీ మూవీ చుట్టూ అనేక వివాదాలు చుట్టుముట్టాయి. వివాదాల మధ్య విడుదలైన ఈ మూవీ హిట్టా ఫట్టా అనేది పక్కన పెడితే ఇందులో కీలక పాత్రలో నటించిన అదాశర్మ కు మాత్రం మంచి మార్కులే పడుతున్నాయి. ఇందులో అదా శర్మ నటన సహజత్వంగా ఉందని చాలా మంది ప్రశంసిస్తున్నారు. సినిమా స్టోరీ పై విమర్శలు చేసే వారు కూడా అదా శర్మ నటన బాగుందని పొగుడుతున్నారు. అలా వివాదాలతో విడుదలైన ది కేరళ స్టోరీతో అదా శర్మకు మంచి క్రేజ్ వచ్చింది. అదాశర్మ కు ప్రస్తుతం బాలీవుడ్ నుండి వరుస ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. 'ది కేరళ స్టోరీ' మూవీ విడుదలై వారం రోజులు కూడా కాకముందే ఈ బ్యూటీ మరో కొత్త సినిమాలో ఛాన్స్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' అనే పేరుతో శ్రేయాస్ తల్పడే హీరోగా ఒక సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఇందులో హీరోయిన్ పాత్ర కోసం పలువురిని అనుకున్నప్పటికీ ఇంకా ఎవరూ ఫైనల్ కాలేదు. తాజాగా ఈ పాత్రకు అదా శర్మను తీసుకున్నట్లు మూవీ టీమ్ రీసెంట్ గా ప్రకటించింది. తెలుగులో అదా శర్మ చాలానే సినిమాలు చేసింది. 'హార్ట్ అటాక్' 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్' 'సన్నాఫ్ సత్యమూర్తి' 'గరం' 'క్షణం' 'కల్కి'వంటి సినిమాల్లో నటించింది. మొదట్లో అదా శర్మకు వరుస ఆఫర్లు వచ్చాయి. ఇందులో చాలా హిట్లు కూడా ఉన్నాయి. అయితే అదా శర్మ తన క్రేజ్ ను ఎక్కువ కాలం నిలుపుకోలేక పోయింది. అలా క్రమంగా అవకాశాలు తగ్గిపోయాయి. ఇప్పుడు ది కేరళ స్టోరీ చిత్రం ద్వారా అదా శర్మ మరోసారి లైమ్ లైట్ లోకి వచ్చింది.

# డైరెక్టర్ శంకర్ ..గేమ్ ఛేంజర్

## క్లైమాక్స్ పూర్తి చేసుకున్న మూవీ

డైరెక్టర్ శంకర్ సినిమా అంటేనే భారీతనం, రంగులమయం. చిత్రీకరణ సెట్స్ విషయంలో ఆయన ఎక్కడా రాజీపడరు. రామ్‌చరణ్‌తో తీస్తున్న 'గేమ్ ఛేంజర్'లో అదే ఫాలో అవుతున్నారు. గతంలో పోలిస్తే భారీతనం ఇంకా పెరిగింది. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం క్లైమాక్ సిన్నివేశాలను చిత్రీకరించారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్‌లో 1200 మందికిపైగా ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టుల నేపథ్యంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తయిందని శంకర్ ట్వీట్ చేశారు. ఇకపై ఫోకస్ అంతా ఇండియన్–2 పైనే! బుధవారం నుంచి సిల్వర్ బులెట్ సీక్వెన్స్‌లో నిమగ్నం' అని పోస్ట్ చేశారు. విశ్వనాయకుడు కమల్‌హాసన్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రమిది. ఇప్పటికే 'ఇండియన్2' చిత్రీకరణ 50 శాతం పూర్తయింది. ఇటీవల తిరుపతి, టోక్యో ప్రాంతాల్లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించిన సంగతి తెలిసిందే! దాదాపు 27 ఏళ్ల తర్వాత భారతీయుడు చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు శంకర్. కాజల్, రకుల్‌ప్రీత్ సింగ్ నాయికలు. రామ్‌చరణ్ తెరకెక్కిస్తున్న 'గేమ్ ఛేంజర్'లో కియారా అద్వాణీ కథానాయిక. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. డిసెంబరులో మూవీ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# ఆర్‌టిసి అన్నీ రకాల బస్సులు అద్దెకు ఇవ్వబడును

## జగిత్యాల డిపో మేనేజర్ బి. రవీందర్ రావు

**జగిత్యాల మే 11 (ప్రజామంటలు):** పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీకు వివాహాది శుభకార్యములకు మరియు విహారయాత్రలకు జగిత్యాల ఆర్టీసీ డిపో నుండి రాజధాని ఏసీ బస్సు నుండి పల్లె




వెలుగు బస్సు వరకు అన్ని రకాలైన బస్సులను అద్దె ప్రాతిపదికన సుఖవంతమైన సురక్షితమైన ప్రయాణాన్ని ఆస్వాదించడానికి మా డిపో బస్సులను అన్ని రూట్లలో ఎల్లవేళలా మీకు అందించగలమని, ఈ అవకాశము ప్రజలు ఉపయోగించుకోగలరని జగిత్యాల డిపో మేనేజర్ బి. రవీందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు టిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో 9440743359" అని తెలియ జేశారు.

# 'కస్టడీ' కోసం చైతన్య టీమ్ అండర్ వాటర్ సాహసాలు

జేమ్స్ కామెరూన్ 'అవతార్ – ది వే ఆఫ్ వాటర్స్' ప్రపంచవ్యాప్తంగా సంచల వసూళ్లు సాధించింది. ఈ సినిమాలో అండర్ వాటర్ సన్నివేశాలను జేమ్స్ కామెరూన్ అద్భుతంగా చిత్రీకరించడం వెనక ఉపయోగించిన సాంకేతికత కానీ.. వీఎఫ్ ఎక్స్ మాయాజాలం కానీ అసాధారణమైనవి. దీనికోసం వందల కోట్ల బడ్జెట్లను వెచ్చించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ కెమెరాలను డిజిటల్ టెక్నాలజీ గాడ్జెట్స్ ని ఉపయోగించారని కథనాలొచ్చాయి. అంతకుముందు జురాసిక్ వరల్డ్ లాంటి సినిమాల్లోను అండర్ వాటర్ సన్నివేశాల కోసం మేకర్స్ అద్భుత సాంకేతికతను ఉపయోగించారు. బ్లూమ్యాట్ గ్రీన్ మ్యాట్ సన్నివేశాలు తెరకెక్కించినా కానీ లైవ్ లీ నెస్ కోసం కొన్ని రియలిస్టిక్ సన్నివేశాల కోసం చాలా రిస్కులు చేయాల్సి ఉంటుంది. నిజానికి అండర్ వాటర్ సన్నివేశాల్ని తెరకెక్కించడం అంత సులువేమీ కాదు. దానికోసం ఉపయోగించే కెమెరాలు కానీ ఇతర సాంకేతిక పరికరాలు కానీ చాలా ఖరీదైనవి. ప్రత్యేకంగా రూపొందించినవి. ఇప్పుడు తెలుగు–తమిళ్ ద్విభాషా చిత్రం 'కస్టడీ' సినిమా కోసం అక్కినేని నాగచైతన్య – వెంకట్ ప్రభు బృందం చాలా ఎఫర్ట్ పెట్టిందని తాజాగా విడుదలైన మేకింగ్ వీడియో చెబుతోంది. కస్టడీ కోసం ఓ మోస్తరు పెద్ద బడ్జెట్ నే వెచ్చించారని ఇంతకుముందు కథనాలొచ్చాయి. ముఖ్యంగా ఈ సినిమాలో విశ్రాంతికి ముందు వచ్చే అండర్ వాటర్ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని ఇలాంటి మెరుపులు సినిమా ఆద్యంతం ఇంకా ఎన్నో ఉంటాయని దర్శకుడు వెంకట్ ప్రభు చెబుతున్నారు. 'కస్టడీ' రేపు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరి కొన్ని గంటల్లో అమెరికా ప్రీమియర్స్ నుంచి టాక్ కూడా స్ప్రెడ్ కానుంది. ఈ అద్భుతమైన కాప్ డ్రామా వినూత్న యాక్షన్ సన్నివేశాలతో రక్తి కట్టిస్తుందని చిత్రబృందం చెబుతోంది. తాజాగా అండర్ వాటర్ మేకింగ్ వీడియోను టీమ్ రిలీజ్ చేసింది. ఈ వీడియోను ఒక పూల్ లో పూర్తిగా సినిమాటిక్ సెటప్ తో చిత్రీకరించిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అండర్ వాటర్ అత్యున్నతమైన టెక్నాలజీ బేస్డ్ కెమెరాలను ఉపయోగించడమే గాక.. క్రేన్ ల సాయంతో సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్న తీరు మ్యాజికల్ గా అనిపిస్తోంది. దీనికోసం చిత్రబృందం చాలా శ్రమించింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com